# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 335 | హైదరాబాద్ | శుక్రవారం | 23-05-2025 | పేజీలు: 08


మిస్ వరల్డ్ బ్యూటీస్.. కాళేశ్వరం మీద నోటీసులు..

# కాళేశ్వరాన్ని కూల్చింది వాళ్లే అని నా డౌట్..

## మేడిగడ్డ దగ్గర బాంబో లేదా మరొకటో పెట్టుంటారు

కాళేశ్వరం పై విచారణ పూర్తయ్యాక.. నోటీసులు ఇవ్వడమేంటి?

కాళేశ్వరం పై నిజానిజాలు త్వరలో తెలుస్తాయి

కాంగ్రెస్ వాళ్లే కూలగొట్టి ఉంటారని నా డౌట్

కాంగ్రెస్‌లో అలాంటి పని చేసే వాళ్లు ఉన్నారు

మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు







హైదరాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):

మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. గురువారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాళేశ్వరంపై నిజానిజాలు త్వరలో తెలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. "నా డౌట్ అయితే కాంగ్రెస్ వాళ్లే కూలగొట్టి ఉంటారు.. మేడిగడ్డ దగ్గర బాంబో లేదా మరొకటో పెట్టుంటారు.. కాంగ్రెస్‌లో అలాంటి పని చేసే వాళ్లు ఉన్నారు." అని కాంగ్రెస్ నేతలపై సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుందని కేటీఆర్ అన్నారు. ఒక బ్యారేజీలో 2 పగుళ్లు వస్తే

మిగతా 2వ పేజీలో

## బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపిస్తోంది

ప్రధాని మోడీ చేతుల మీదుగా బేగం పేట స్టేషన్ ప్రారంభం

విమానాశ్రయాన్ని తలపించే విధంగా ఆధునీకరణ

కేంద్రంతో కలిసి మరిన్ని అభివృద్ధి పనులకు రాష్ట్ర హామీ

2



## ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటిన "అగ్నివీరులు".. అంతా 20 ఏళ్ల లోపు వారే..

పాకిస్తాన్ దాడిని తిప్పికొట్టిన అగ్నివీరులు..

కీలక సైనిక స్థావరాలను కాపాడిన యువ రక్తం..

3000 మంది అగ్నివీరులు పాల్గొన్నట్లు పేర్కొన్న రక్షణ శాఖ..

వీరి సేవలపై ప్రశంసల వర్షం..

2



## బుల్లెట్

# దిగిందా?లేదా..

కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ

అమృత్ భారత్ పథకంలో విశేష ప్రగతి

కొత్త రైల్వే లైన్లు మరియు

తిరుపతి రైలు సేవల అభివృద్ధి

2



# తల్లడిల్లుతున్న దండకారణ్యం..

## మావోయిస్టులకు అతిపెద్ద దెబ్బ



18 నెలల్లో 330 మంది మృతి

దండకారణ్యంపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్

సేఫ్ జోన్లలోకి చొచ్చుకెళ్లిన భద్రతా బలగాలు

బీటలువారుతున్న నక్సల్స్ కంచుకోటలు

బీజాపూర్, సుక్మా, నారాయణపూర్, అబూజ్‌మడ్‌పై ఉక్కుపాదం

ముమ్మర కూంబింగ్‌తో మావోయిస్టుల ఉక్కిరిబిక్కిరి


వ్యూహాత్మకంగా ముందుకుసాగిన భద్రతా బలగాలు

కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ ఇదే తొలిసారి

కోలుకోలేని ఎదురుదెబ్బ అంటున్న పరిశీలకులు

2





## "రహీం యార్ ఖాన్ ఎయిర్ బేస్ ఐసీయూలో ఉంది"..

పాక్ రహీం యార్ ఖాన్ ఎయిర్‌బేస్ ఐసీయూలో ఉంది..

భారత వైమానిక దాడిపై ప్రధాని మోడీ..

ఆపరేషన్ సిందూర్‌లో 11 పాక్ వైమానిక స్థావరాలపై దాడి..

రాజస్థాన్ మే 22(ప్రజాక్షేత్రం):

పాకిస్తాన్‌పై భారత్ "ఆపరేషన్ సిందూర్" నిర్వహించిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్రమోడీ గురువారం రాజస్థాన్ బహిరంగ సభలో పాల్గొన్నారు. బికనీర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పాకిస్తాన్‌పై మోడీ విరుచుకుపడ్డారు. ముఖ్యంగా భారత్, పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై జరిపిన దాడుల్ని మోడీ హైలెట్ చేశారు. పాకిస్తాన్‌లోని రహీం యార్ ఖాన్ ఎయిర్‌బేస్‌కు జరిగిన విధ్వంసం గురించి మాట్లాడుతూ.. ఆ ఎయిర్‌బేస్ "ఐసీయూ"లో ఉందని అన్నారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ.." నేను ఢిల్లీ నుండి ఇక్కడికి వచ్చినప్పుడు, బికనీర్‌లోని

మిగతా 2వ పేజీలో

## బ్యాంకర్లు ఆర్థికసాయం చేస్తే..

## సమాజానికి మరింత ఉపయోగం

బ్యాంకర్లు సామాజిక బాధ్యత కూడా తీసుకోవాలి

ఉద్యోగాలతో పాటు యువత స్వయం ఉపాధికీ అవకాశం కల్పిస్తున్నాం

అందుకే.. రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభిస్తున్నాం

ఇప్పటికే.. రూ.6250 కోట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఇస్తుంది

బ్యాంకర్లు ఆర్థికసాయం చేస్తే.. సమాజానికి మరింత ఉపయోగం :భట్టి విక్రమార్క

2



# “కాళేశ్వరాన్ని కూల్చింది వాళ్లే అని నా డౌట్..

**మొదటిపేజీ తరువాయి**

ఏదో అయినట్లు చేస్తున్నారని విమర్శించారని.. కమీషన్ల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే కాళేశ్వరం డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ఘోష్ విచారణ పూర్తయిందని అని చెప్పి.. ఇప్పుడు నోటీసులు ఇవ్వడమేంటని ప్రశ్నించారు.

సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి అపరిచితుడిలా ఉన్నారని విమర్శించారు. అపరిచితుడి సినిమాలోని రెమో, రాము పాత్రలు ముఖ్యమంత్రికి అబ్బుతాయన్నారు. అప్పు పుట్టలేదని రెమో అంటారు.. రూ.లక్షా 60వేల కోట్లు రాము అప్పు చేశారని వ్యాంగ్యాస్త్రాలు సంధించారు. ఉన్న డిక్లరేషన్లకే దిక్కు లేదని.. ఇప్పుడు నల్లమల డిక్లరేషన్ ఎందుకు? అని ప్రశ్నించారు. నెల రోజులుగా సీఎం మదిలో ఉన్నవి వరల్డ్ బ్యూటీస్, కేసీఆర్‌కు నోటీసుల అన్నారు. తాము కట్టిన వాటి ముందు వరల్డ్ బ్యూటీస్ ఫొటోలు దిగుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

‘రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నది. కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైల్‌లు కదులుతలేవు. తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారు. మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్. రెండు లక్షల రుణమాఫీ ఎంతమంది చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు.

వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది. ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదు. చార్మినార్ అగ్ని ప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూచేసే సమయం లేదా? అని ప్రశ్నించారు.

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మల్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదాం.’ అని కేటీఆర్ అన్నారు.



**మేడిగడ్డను బాంబు పెట్టి పేల్చేశారు**

గతంలో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ పై సుప్రీంకోర్టులో ఎవరో కేసు వేశారని బీఆర్ఎస్ నేత కేటీఆర్ గుర్తుచేశారు. అయితే దానిని న్యాయస్థానం కొట్టివేసిందని చెప్పారు. అందులో ఏం తప్పులేదని.. అంతా సక్కగానే జరిగిందని కోర్టు చెప్పిందని అన్నారు. కాళేశ్వరం అనేది ఇంజనీరింగ్ అద్భుతమని అదే సమయంలో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినట్లు చెప్పారు. మేడిగడ్డ ప్రాజెక్ట్‌ను బీజేపీ, కాంగ్రెస్ దొంగలే బాంబు పెట్టి పేల్చేసి ఉండొచ్చని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు వేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు తోడు దొంగలేనని.. ఎవరినీ నమ్మాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

**అందాల పోటీలతో సీఎం బిజీ**

మరోవైపు మిస్ వరల్డ్ పోటీల గురించి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. 500 మంది అన్నదాతలు చనిపోతే సీఎం రేవంత్.. అందాల పోటీల్లో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. రైతుల ఆత్మహత్యలపై సమీక్ష నిర్వహించే సమయం ముఖ్యమంత్రికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఫైల్స్ కదలాలంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. తమ ప్రభుత్వంలో మంత్రులు 30శాతం కమిషన్ తీసుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సైతం స్పష్టం చేశారని కేటీఆర్ అన్నారు.

సీఎం.. రోజుకో మాట చెప్తున్నారు

సీఎం రేవంత్ రెడ్డిలో ఒక అపరిచితుడు దాగున్నాడని కేటీఆర్ ఆరోపించారు. ఒకరోజు కాళేశ్వరాన్ని కూలేశ్వరం అంటారని.. మరో రోజు దాని పరిధిలోని మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ కు నీరు ఇస్తామని చెబుతారని గుర్తుచేశారు. ఓ రోజు అప్పు లేదని అంటారని.. మరో రోజు అసెంబ్లీలో రూ.1,70,000 కోట్లు రుణం తీసుకున్నామని చెప్తారని కేటీఆర్ అన్నారు. ఒక రోజు కేసీఆర్ ఆనవాళ్లు తొలగిస్తామని చెప్తారని.. మరొక రోజు కేసీఆర్ కట్టిన ప్రతీది తిరిగి చూపిస్తారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ‘మల్టిపుల్ పర్సనాలిటీ డిసార్డర్’ అనే మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని చెప్పారు.

## బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపిస్తోంది

- ప్రధాని మోడీ చేతుల మీదుగా బేగంపేట స్టేషన్ ప్రారంభం
- విమానాశ్రయాన్ని తలపించే విధంగా ఆధునీకరణ
- కేంద్రంతో కలసి మరిన్ని అభివృద్ధి పనులకు రాష్ట్ర హామీ

**హైదరాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):**

‘అమృత్ భారత్’ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునికీకరించిన 103 రైల్వే స్టేషన్లను భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన బేగంపేట, కరీంనగర్, వరంగల్ స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌కి చెందిన సూళ్లూరు పేట స్టేషన్‌లు ఉన్నాయి. బేగంపేట రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచి చూస్తున్న బేగంపేట స్టేషన్ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని తలపించేలా మారిందని ఆనందం వ్యక్తం చేశారు.

అలాగే, భవిష్యత్‌లో మరిన్ని రైల్వే స్టేషన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసికట్టుగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. గట్కేసర్ నుండి యాదాద్రి వరకు భక్తుల కోసం ఎంఎంటీఎస్ సర్వీస్‌ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండ రైల్వే మార్గాన్ని వేగంగా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరినట్లు చెప్పారు. ఘట్ కేసర్ - యాదాద్రి మార్గాన్ని ఆరు నెలల్లో పూర్తిచేయాలన్న దిశగా ప్రయత్నిస్తున్నామని, దీనిపై సీఎం తో చర్చించి త్వరిత క్లియరెన్స్‌కి సహకరిస్తానని తెలిపారు.

## “రహీం యార్ ఖాన్ ఎయిర్ బేస్ ఐసీయూలో ఉంది”..

**మొదటిపేజీ తరువాయి**

నల్ విమానాశ్రయంలో దిగాను. పాకిస్తాన్ కూడా దీనిని లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నించింది కానీ వారు ఈ వైమానిక స్థావరాన్ని దెబ్బతీయడంలో విఫలమయ్యారు. సరిహద్దుకు అవతలి వైపున రహీం యార్ ఖాన్ వైమానిక స్థావరం ఉంది. ఇది ఐసియులో ఉంది. ఇది ఎప్పుడు తెరుచుకుంటుందో తెలియదు? భారత దళాలు ఈ వైమానిక స్థావరాన్ని ధ్వంసం చేశాయి.” అని అన్నారు.

“ ఈ నేలపై ప్రమాణం చేస్తున్నా, భారతదేశాన్ని ఎవరి ముందు పడనివ్వను” అని అన్నారు. పవిత్ర సిందూరాన్ని తుడిచిపెట్టిన వారి అంతు చూశాము, భారతదేశ రక్తాన్ని చిందించిన వారు ఇప్పుడు మూల్యం చెల్లించుకున్నారని, భారత్ మౌనంగా ఉంటుందని భావించిన వారు ఇప్పుడు దాక్కున్నారని, తమ ఆయుధాల గురించి గొప్పలు చెప్పుకున్న వారు ఇప్పుడు శిథిలాల కింద ఖననం చేయబడ్డారని ప్రధాని మోడీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ ప్రతీకార చర్య కాదని, న్యాయం యొక్క కొత్త రూపం అని నొక్కి చెబుతూ, ఇది కేవలం ఆగ్రహాన్ని వ్యక్తపరచడమే కాకుండా భారతదేశం యొక్క అచంచలమైన బలం మరియు దృఢ సంకల్పాన్ని ప్రదర్శించిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ వైమానిక దళం పాకిస్తాన్‌లోని 11 ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేసింది. ముఖ్యంగా రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌తో సహా రఫికీ, సర్గోదా, జకోబాబాద్, కరాచీ, స్కర్దు, రహీం యార్ ఖాన్ ఇలా పలు వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ దాడి తర్వాతే పాకిస్తాన్ కాళ్ల బేరానికి వచ్చింది.

## బుల్లెట్ దిగిందా?లేదా..

- కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ
- అమృత్ భారత్ పథకంలో విశేష ప్రగతి
- కొత్త రైల్వే లైన్లు మరియు తిరుపతి రైలు సేవల అభివృద్ధి

**కరీంనగర్ మే 22(ప్రజాక్షేత్రం):**

‘గతంలో బీఆర్ఎస్ సహా కొన్ని పార్టీల నాయకులు రైల్వే అభివృద్ధిపై కేవలం లేఖలు రాసి బాధ్యతను దూరం చేసుకున్నారు. కానీ ఇప్పుడు అభివృద్ధి కనిపిస్తున్నాక - ఇదంతా తమ వల్లే జరిగిందని ప్రచారం చేస్తున్నారు. మాటలకే పరిమితమవ్వకుండా వాస్తవిక ఫలితాలు చూపాలన్నది ప్రధాన విషయం. బుల్లెట్ దిగిందా? లేదా? అనేది ప్రజలే తేల్చాలి,” అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.

అమృత్ భారత్ పథకం కింద ఆధునీకరించిన కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో కరీంనగర్ స్టేషన్ మార్పే నిదర్శనమన్నారు. అలాగే, జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా అమృత్ భారత్ పథకంలో చేర్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

61 కిలోమీటర్ల మేర ఈ లైన్ నిర్మాణానికి సర్వే పూర్తయ్యిందని, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) కూడా సిద్ధమైందని చెప్పారు. దీని కోసం రూ.1480 కోట్ల వ్యయం అంచనా వేసినట్టు వివరించారు. త్వరలో కేంద్రం ఈపై నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్య రైలు నడిపేందుకు తనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా లేఖలు రాశారని చెప్పారు. అయితే, రద్దీ , సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడలేదని, ప్రస్తుతం వారానికి రెండు సార్లు నడుస్తున్న ఈ రైలును నాలుగు సార్లు నడిపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

దేశవ్యాప్తంగా రూ.25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని, వాటిలో భాగంగా రూ.2 వేల కోట్లతో ఆధునీకరించిన 103 స్టేషన్లను ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభించారని అన్నారు. కరీంనగర్ స్టేషన్ కూడా వాటిలో ఒకటి. రూ.27 కోట్ల వ్యయంతో జరిగిన ఆధునీకరణ పనుల తరువాత కరీంనగర్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఎయిర్‌పోర్టు స్థాయిలో సదుపాయాలు కలిగిన ఈ స్టేషన్‌లో లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఏసీ/నాన్‌ఏసీ వెయిటింగ్ హాల్స్, ఫుడ్ కోర్టులు, టాయిలెట్లు, సోలార్ ప్లాంట్ వంటి అనేక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు సెల్ఫీలు తీసుకునే స్థాయికి ఇది చేరిందని ఆయన తెలిపారు.

గత 11 ఏళ్లలో రాష్ట్రంలో 20కి పైగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టామని, మొత్తం 2,298 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్క తెలంగాణకే రూ.42,119 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రమే రూ.5,337 కోట్ల బడ్జెట్ కేటాయించామన్నారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను త్వరలో అమృత్ భారత్ పథకంలో చేర్చుతామని, ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో కూడా ఒక లైన్‌ను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. హసన్‌పర్తి-కరీంనగర్ నూతన రైల్వే మార్గానికి సంబంధించిన అన్ని చర్యలు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్‌లో సత్తా చాటిన “అగ్నివీరులు”.. అంతా 20 ఏళ్ల లోపు వారే..

- పాకిస్తాన్ దాడిని తిప్పికొట్టిన అగ్నివీరులు..
- కీలక సైనిక స్థావరాలను కాపాడిన యువ రక్తం..
- 3000 మంది అగ్నివీరులు పాల్గొన్నట్లు పేర్కొన్న రక్షణ శాఖ..
- వీరి సేవలపై ప్రశంసల వర్షం..

**న్యూఢిల్లీ మే 22(ప్రజాక్షేత్రం):**

“ఆపరేషన్ సిందూర్”తో భారత్ పహల్గామ్ ఉగ్రదాడికి పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ కేవలం 5 రోజుల్లోనే కాళ్ల బేరానికి వచ్చింది. పాక్ వైమానిక ఆస్తుల్లో 20 శాతాన్ని కోల్పోయింది. మొత్తం 11 పాక్ ఎయిర్‌బేస్‌లను భారత్ ధ్వంసం చేసింది. దీనికి తోడు పాకిస్తాన్, పీఓకే లోని లష్కరే తోయిబా, జైష్ ఏ మహ్మద్ ఉగ్రవాద కార్యాలయాలు, ట్రైనింగ్ కేంద్రాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదుల హతమయ్యారు.

ఇదిలా ఉంటే, ఈ ఆపరేషన్ ఇంత విజయవంతం కావడంతో “అగ్నివీరుల” కృషి ఉందని రక్షణ వర్గాలు ప్రశంసించాయి. సుమారుగా 3000 మంది అగ్నివీరులు గన్నర్లు, ఆపరేటర్లు, భారీ వాహన డ్రైవర్లుగా తమ సేవల్ని అందించారని, వీరి పనితీరు సాధారణ సైనికులతో సమానంగా ఉందని ప్రశంసలు దక్కుతున్నాయి. వీరందరి వయసు 20 ఏళ్ల లోపే కావడం గమనార్హం. వీరందర్ని అగ్నిపథ్ పథకం ద్వారా సైన్యం రిక్రూట్ చేసుకుంది.

పాకిస్తాన్ క్షిపణి, డ్రోన్ దాడుల నుంచి భారత సైనిక స్థావరాలను రక్షించారు. కీలకమైన వాయు రక్షణ వ్యవస్థను నిర్వహించడం నుంచి పదే పదే శత్రువు దాడి చేస్తున్నప్పటికీ అనేక స్థావరాలను, నగరాలను కాపాడుకోవడంలో అగ్నివీరులు అత్యున్నత ప్రతిభను కనబరిచారు. ప్రతీ వైమానిక రక్షణ యూనిట్‌లో 150200 మంది అగ్నివీరులు ఉన్నారని, ప్రధానంగా పశ్చిమ సరిహద్దుల్లో మోహరించినట్లు సైనిక వర్గాలు తెలిపాయి.

అగ్నివీరులు ముఖ్యంగా నాలుగు విభాగాల్లో పని చేశారు. గన్నర్లుగా, ఫైర్ కంట్రోల్ ఆపరేటర్లుగా, రేడియో ఆపరేటర్లుగా, గన్స్‌క్షిపణులు అమర్చిన హెవీ డ్యూటీ వాహనాలకు డ్రైవర్లుగా పనిచేశారు. భారత తయారీ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ ఆకాష్‌తీర్ యాక్టివేట్ చేయడానికి, ఆపరేటర్ చేయడానికి సహాయం చేశారు.

భుజం నుంచి ప్రయోగించే క్షిపణులను, L70, Zu232B వంటి అప్‌గ్రేడ్ చేసిన యాంటీఎయిర్‌క్రాఫ్ట్ గన్‌లను నిర్వహించడం, పెచోరా, షిల్కా, OSAAK, స్ట్రెలా ,తుంగుస్కా వంటి మ్యానింగ్ సిస్టమ్‌లు, ఆకాష్ మిస్సైల్ సిస్టమ్, ఇతర ఉపరితలం నుండి గాలికి ప్రయోగించే క్షిపణులను మోహరించడం, ప్రయోగించడంలో చురుకుగా పాల్గొన్నారు.



రన్నింగ్ రాడార్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, ఆకాష్‌టీర్ నోడ్‌లు, కొన్ని ఆయుధ వ్యవస్థలను మోహరించిన తర్వాత ఫార్వర్డ్ జోన్‌లలో సెంట్రీలుగా కూడా వ్యవహరించాయి.

**అగ్నివీర్ పథకం:**

నాలుగు ఏళ్ల సేవల కోసం సైన్యంలో యువకులను రిక్రూట్ చేసుకునేందు కేంద్రం “అగ్నివీర్” పథకాన్ని ప్రవేశపెట్టింది. వారిలో 25% మందిని మరో 15 సంవత్సరాలు రెగ్యులర్ చేస్తారు. వీరు 17.5 ఏళ్ల నుంచి 21 సంవత్సరాల మధ్య యువత అగ్ని పథ్ స్కీమ్‌కి అర్హులు. అగ్నివీర్‌లు సర్వీస్‌లో మొదటి సంవత్సరంలో రూ.4.76 లక్షల వార్షిక జీతం, నాలుగో ఏడాదిలో రూ. 6.92 లక్షలు పొందుతారు, రూ.48 లక్షల నాన్‌కంట్రిబ్యూటరీ బీమా కవర్, సర్వీస్ కారణంగా మరణిస్తే రూ.44 లక్షల అదనపు ఎక్స్‌గ్రేషియా పొందుతారు.

సాధారణ సైనికుల మాదిరిగా, నాలుగు సంవత్సరాల తర్వాత సైన్యం నుంచి బయటకు వచ్చిన వారికి పెన్షన్లు, ఆరోగ్య సంరక్షణ, క్యాంటీన్ వంటి ప్రయోజనాలు లభించవు. అగ్నివీరులు నాలుగేళ్ల సర్వీసు తర్వాత కేంద్ర సాయుధ పోలీస్ దళాల్లో ప్రభుత్వం 10 శాతం ఖాళీలను రిజర్వ్ చేసింది. హర్యానా, రాజస్థాన్ సహా కొన్ని రాష్ట్రాలు ఇప్పటికే తమ పోలీసు దళాలలో అగ్నివీర్లకు రిజర్వేషన్లు ప్రకటించాయి.

## తల్లడిల్లుతున్న దండకారణ్యం ..

- మావోయిస్టులకు అతిపెద్ద దెబ్బ
- 18 నెలల్లో 330 మంది మృతి
- దండకారణ్యంపై కేంద్ర ప్రభుత్వం ఫోకస్
- సేఫ్ జోన్లలోకి చొచ్చుకెళ్లిన భద్రతా బలగాలు
- బీటలువారుతున్న నక్సల్స్ కంచుకోటలు
- బీజాపూర్, సుక్మా, నారాయణపూర్, అబూజ్‌మడ్‌పై ఉక్కుపాదం
- ముమ్మర కూంబింగ్‌తో మావోయిస్టుల ఉక్కిరిబిక్కిరి
- వ్యూహాత్మకంగా ముందుకుసాగిన భద్రతా బలగాలు
- కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్‌కౌంటర్ ఇదే తొలిసారి
- కోలుకోలేని ఎదురుదెబ్బ అంటున్న పరిశీలకులు

**హైదరాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):**

దశాబ్దాల పాటు ఎత్తుకు పైఎత్తులు.. వ్యూహాలకు ప్రతివ్యూహాలతో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య దండకారణ్యంలో సాగుతున్న పోరు ఒక ఎత్తైతే.. నక్సల్ మిషన్ 2026 మరో ఎత్తుగా నిలిచింది. తుపాకీ మోతలు.. దూసుకొస్తున్న తూటాలతో దండకారణ్యం దద్దరిల్లుతోంది. ఒక్కొక్కరుగా అన్నలు నేలకొరుగుతుంటే అడవితల్లి తల్లడిల్లుతోంది. ఏడాది కాలంలోనే వందలాది మంది మావోయిస్టులు తుపాకీ తూటాలకు బలయ్యారు.

**కీలక స్థావరాలపై ఫోకస్..**

వామపక్ష తీవ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. దీంతో నక్సల్స్ ఇలాకా అబూజ్‌మడ్‌లో భద్రతా బలగాలు గతేడాది కాలుమోపాయి. 2024లో దండకారణ్యంలో మావోయిస్టుల సంచారంపై ఉక్కుపాదం మోపేలా ప్రతి అడుగూ వ్యూహాత్మకంగా వేస్తూ వచ్చాయి. మావోయిస్టులకు ప్రధాన స్థావరాలుగా ఉన్న బీజాపూర్, సుక్మా, నారాయణపూర్, అబూజ్‌మడ్ ప్రాంతాల్లో ముమ్మర కూంబింగ్‌తో మావోయిస్టులను ఉక్కిరిబిక్కిరి చేశారు.



**డ్రోన్లు, హెలికాప్టర్లతో ఆపరేషన్..**

మావోయిస్టులకు పెట్టని కోటలుగా ఉన్న దండకారణ్యంలోని ప్రాంతాల్లోనూ కేంద్ర బలగాలు పాగా వేసుకుంటూ ఆపరేషన్‌ను కొనసాగించాయి. ఇక మావోయిస్టులకు ప్రధాన కేంద్రంగా ఉన్న కర్రెగుట్టలను జల్లెడ పట్టేందుకు ఏకంగా 24 వేల మంది భద్రతా బలగాలను రంగంలోకి దింపి, హెలిక్యాప్టర్లు, ప్రత్యేక రోబోట్‌లు, డ్రోన్లతో ఆపరేషన్ చేపట్టాయి. దాదాపు 20 రోజుల పాటు సాగిన ఈ ఆపరేషన్‌లో పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోయారు.

**అత్యంత ప్రతిష్ఠాత్మకంగా**

2024 జనవరి నుంచి మొదలుపెట్టిన నక్సల్ మిషన్ 2026ను భద్రతా బలగాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయని ఉమ్మడి ఏపీ విశ్రాంత డీజీపీ హెచ్.జె.దొర అన్నారు. ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. డ్రోన్ల వినియోగం, హెలికాప్టర్ల వినియోగంతో కీకారణ్యంలోనూ మావోయిస్టుల జాడ తెలుసుకుని విరుచుకుపడ్డాయని వివరించారు. దండకారణ్యంలో ఏడాదికి పైగా హోరాహోరీగా సాగిన పోరులో భద్రతా బలగాలే పైచేయి సాధించాయని స్పష్టం చేశారు.

**మావోయిస్టు చరిత్రలో..**

2024లో జరిగిన ఎన్ కౌంటర్లలో 215 మంది మావోయిస్టులు మృతిచెందారు. 2025 జనవరి నుంచి మే 21 వరకు 115 మంది హతమయ్యారు. మొత్తంగా మావోయిస్టు పార్టీ చరిత్రలో ఒక్క ఏడాదిన్నరకాలంలో 330 మావోయిస్టులు మృతిచెందడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

## బ్యాంకర్లు ఆర్థికసాయం చేస్తే.. సమాజానికి మరింత ఉపయోగం

- బ్యాంకర్లు ఆర్థికసాయం చేస్తే.. సమాజానికి మరింత ఉపయోగం
- బ్యాంకర్లు సామాజిక బాధ్యత కూడా తీసుకోవాలి
- ఉద్యోగాలతో పాటు యువత స్వయం ఉపాధికీ అవకాశం కల్పిస్తున్నాం
- అందుకే.. రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభిస్తున్నాం
- ఇప్పటికే.. రూ.6250 కోట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం ఇస్తుంది
- బ్యాంకర్లు ఆర్థికసాయం చేస్తే.. సమాజానికి మరింత ఉపయోగం

**:భట్టి విక్రమార్క**



జూన్ 2వ తేదీన ఐదు లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్న లక్ష్యాన్ని సమయానికి సాధించేందుకు బ్యాంకర్ల సహకారం అవసరమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (SLBC) సమావేశంలో ఆయన 2025 26 ఆర్థిక సంవత్సరానికి రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవడం ముఖ్యమని అన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు లక్షల యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూ.6,250 కోట్లు సబ్సిడీతో ఈ పథకం అమలు చేస్తున్నట్టు తెలిపారు. యువతను ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పడేలా పథకం రూపొందించామని తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకం సజావుగా అమలవడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక నోడల్ అధికారి నియమించి సమన్వయం చేయాలని, పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రత్యేకంగా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తోందని, ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి రూ.21 వేల కోట్లను బ్యాంకుల్లో జమ చేసి రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు తెలిపారు. అలాగే రైతు బీమా ప్రీమియం డబ్బులు ప్రభుత్వం కట్టుతుందని తెలిపారు.

అదివి బిడ్డల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఇన్‌దిరా సౌర గిరి జల వికాస పథకం రూపకల్పన చేసి, రూ.12,600 కోట్లు ఖర్చు పెట్టి ఆరు లక్షల 70 వేల ఎకరాలలో సౌర విద్యుత్తును సాగులో ఉపయోగించాలని ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్షల కోట్లు వడ్డీ రహిత రుణాలుగా ఇస్తూ మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటు చేస్తున్నామని, పరిశ్రమల కోసం ట్రైనింగ్ అందిస్తున్నామని తెలిపారు. మూసీ నదిని పునర్జీవం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు, ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్య పారిశ్రామిక అభివృద్ధి కోసం వివిధ క్లస్టర్ల ఏర్పాట్లపై ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు.

# బీచుపల్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన వనపర్తి ఎమ్మెల్యే దంపతులు

**ప్రత్యేక పూజలో పాల్గొన్న తూడి శారదా,తూడి మేగారెడ్డి**

**పెద్దమందడి,మే 22(ప్రజాక్షేత్రం):** హనుమాన్ జయంతి వేడుకను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు, గురువారం బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదం ఇచ్చారు. బీచుపల్లి ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితుడని కోరిన కోరికలు తీర్చే స్వామివారిని సేవించుకుంటారని వేద పండితులు వివరించారు.ఈ కార్యక్రమంలో



మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్,యాపర్ల రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్ విద్యార్థులకు మంత్రి సీతక్క సన్మానం

**నర్సంపేట,మే 22(ప్రజాక్షేత్రం):** అకాడమిక్ సక్సెస్ మీట్ లో భాగంగా గురువారం రోజు హైదరాబాద్ బంజారాహిల్స్, లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్లో గిరిజన గురుకులాలు ఆశ్రమ పాఠశాలలో 100% ఫలితాలు సాధించిన ప్రిన్సిపల్స్ 10వ తరగతి ఇంటర్మీడియట్ లో టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను సమావేశ నిర్వహించారు. ముఖ్యఅతిథి గ్రామీణ పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ను సన్మానించడం జరిగింది.ఈ సన్మానంలో తమ 12వ తరగతి టాపర్స్ గోనికొండ గణేష్ కేదావత్ గోపాల్ అదే విధంగా తమ పదవ తరగతి టాపర్స్ అజ్మీర రాజ్ కుమార్,గుగులోతు నవదీప్ లు ఉండడం మంత్రివర్యులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్ ఐఏఎస్ గిరిజన గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి చేతుల మీదుగా సన్మానం పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అద్భుత ఫలితాన్ని సాధించిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందిని ప్రిన్సిపాల్ గట్ల సురేందర్, డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి మరియు స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య అభినందించారు.








# ఘనంగా హనుమాన్ జయంతి

**అశోకనగర్ గ్రామం లో మహాన్నదానం కార్యక్రమం...**

**నర్సంపేట,మే 22(ప్రజాక్షేత్రం):** హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ పరపతి సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు,మహా అన్నదాన కార్యక్రమం. ఖానాపూర్ మండలం లోని అశోకనగర్ గ్రామం లో శ్రీశ్రీ కోదండ రామాలయం లో హనుమాన్ పరపతి సంఘం అధ్యక్షుడు కోదాటి దేవేందర్ రావు అధ్యక్షతనలో హనుమాన్ సంఘం సభ్యులు, మాలధారణ స్వాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ స్వాముల ఇరుమూడులతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా ఆలయంలో పండుగా వాతావరణం నెలకొన్నది.మహాన్నదానం కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు కళ్లెపు వెంకటనారాయణ,కార్యదర్శి అల్వాల రమేష్,కోశాధికారి కూస మునేందర్,కార్యవర్గ సభ్యులు మన్నూరి లక్ష్మీనారాయణ,ఇరుకు వీరన్న,కొట్టెం నరసయ్య,రామ సహాయం ఉపేందర్ రెడ్డి, పెనుక వెంకన్న, గురు స్వాములు వడ్లకొండ ఎంకన్న, బానోతు బద్రు,స్వాములు వాసం కృష్ణ,సింగిరెడ్డి రాజు, వెనుక నిరంజన్,మోకాళ్ళ సందీప్,జింకల తరుణ్ కుమార్,కూస రాజు, రామాలయం కమిటీ చైర్మన్ జినుకల సురేష్,భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆవులకు మత్తు మందు ఇంజక్షన్ లు ఇచ్చి దొంగిలించే ముఠా గుట్టు రట్టు





**6 గురిని పట్టుకుని దెగ్లూర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించిన సిసిఎస్ సిబ్బంది.**

**నిజామాబాద్,మే 22 (ప్రజాక్షేత్రం):** జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు సిసిఎస్ అధికారులు ఆవులను దొంగిలించే ముఠాను పట్టుకున్నారు.ఆవులకు మత్తుమందు ఇంజక్షన్లు ఇచ్చి వాటిని ఇన్నోవా వాహనం మరియు ఇతర వాహనంలో దొంగతనంగా తరలించే ముఠాను నాందేడ్ కి వెళ్లి రెండు రోజులుగా వారి గురించి గాలించి ముఠాను పట్టుకున్నామని గురువారం సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ తెలిపారు.ఆరుగురిని అదుపులో తీసుకున్నామని అన్నారు. సయ్యద్ హుమార్,సయ్యద్ అమీర్,అబ్దుల్ కలాం, సయ్యద్ షహెబ్,సమీర్ అలీ, మహబూబ్ లను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు.వీళ్లు వాడుతున్న ఇన్నోవా కార్ కు వాళ్లు ప్రెస్ అని బండికి రాయించుకొని అలాగే పోలీస్ బోర్డులు పెట్టుకొని దొంగ నెంబర్ ప్లేట్లు పెట్టి సీట్లు తీసివేసి ఆవులని తరలిస్తున్నారు.కారుని సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తము దెగులూర్ పోలీస్ వారికి అప్పగించామని అన్నారు.సిసిఎస్ ఇన్స్పెక్టర్ సురేష్, సిబ్బంది యాదగిరి,సుభాష్,నీలేష్, నరేష్ లు ఉన్నారు.




# మాదక ద్రవ్యాల వినియోగాల అనర్థాలపై అవగాహన కార్యక్రమం..!

**సుల్తానాబాద్,మే 22(ప్రజాక్షేత్రం):** మాదక ద్రవ్యాల అనర్థాలపై ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన రెండో విడత శిక్షణ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్,ఎస్సై చిరంజీవి లు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రస్తుత ఈ కాలంలో అత్యధికంగా పాన్,గుట్కా, మత్తు పదార్థాల అలవాటుకు లోనై వారి కుటుంబాలను తలదించుకునేలా చేస్తున్నారని ఉపాధ్యాయులకు తెలిపారు.ఈనాటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలుగా ఎదగడానికి, ఉపాధ్యాయులుగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు వారి కుటుంబ సభ్యులకు పలు సమావేశాల్లో తెలియజేయాలని సూచించారు.ఆరోగ్య వంతమైన సమాజాన్ని తయారు చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు.ఈ సందర్భంగా డ్రగ్ రహిత సమాజాన్ని తయారుచేస్తానని ఉపాధ్యాయులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ చంద్ర మిషన్,స్పీకర్ మారుతి రాజు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ హార్ట్ బేస్డ్ ఎడ్యుకేషన్,విద్యార్థుల్లో మానసిక వికాసం చెందే యోగా,ధ్యానం లాంటికి ప్రాముఖ్యత ఇవ్వాలని తెలిపారు.ఉపాధ్యాయులే సరైన మార్గదర్శకులని తెలిపారు.ఉపాధ్యాయులచే యోగా అభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఆరెపల్లి రాజయ్య, ప్రోగ్రాం అబ్జర్వర్ సి.హెచ్ ప్రద్యుమ్న కుమార్, ఆర్.పీ లు జి .జగదీశ్వర్, కె.శ్రీనివాస్,జె.శ్రీనివాస్, డి.నాగరాజు,సిఆర్.పి సదానందం,సి.సి.ఓ.రజియా మరియు అంతర్గాం, జూలపల్లి,సుల్తానాబాద్, రామగిరి,మంథని,ఎలిగేడు, కమాన్ పూర్,ధర్మారం మండలాల ఆంగ్లం మరియు సెకండరీ గ్రేడ్ టీచర్స్ మొత్తము దాదాపు 160 ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ఆశీస్సులు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు**

**పెద్దపల్లి,మే 22(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్ విజయ రమణారావు కోరారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం పెద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మల్యాల కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని పెద్దపల్లి ఎమ్మెల్యే దర్శించుకున్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను వేదమంత్రాలతో ఆశీర్వదించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ఆంజనేయస్వామి ఆశీర్వాదాలు కలిగి ఉండాలని, ఈ యేడు పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్‌రావు,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, దుగ్యల సంతోష్ రావు, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్,పోల్సని సునీల్ రావు, పెద్దపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

**జనసేన నాయకులు అచ్చే వీరబాబు,అచ్చే గోవింద్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు**

**ఏలేశ్వరం,మే 22(ప్రజాక్షేత్రం):** గ్రామీణ ప్రాంతమైన సిరిపురంలో జనసేన నాయకులు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో మండల ఉపాధ్యక్షుడు అచ్చే వీరబాబు ,అచ్చే గోవింద్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు దోహదపడతాయని ఎమ్మెల్యే సత్యప్రభ తెలిపారు .ఈ శిబిరంలో కిరణ్ కంటి ఆసుపత్రి వైద్య బృందం 160 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.వీరిలో 30 మందిని శస్త్ర చికిత్స నిమిత్తం సోమవారం కిరణ్ కంటి ఆసుపత్రికి పంపిస్తున్నట్లు నిర్వాహకులు అచ్చే వీరబాబు,అచ్చే గోవిందు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కిరణ్ కంటి ఆసుపత్రి వారు రోగులందరికీ ఉచితంగా చికిత్స, రవాణా,మందులు,భోజన వసతి కల్పిస్తారని,శస్త్రచికిత్స అనంతరం పాలోఆప్ ట్రీట్మెంట్ కూడా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్,జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,గంగిరెడ్ల మణికంఠ,పలివెల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ వనుమ్ మంగ,ధనేకుల వీరభద్రం,జనసైనికులు సాగి వెంకటరమణ,సింగులూరి నాని,గోగుల అఖిల్ తదితరులు తెలిపారు.

# సుల్తానాబాద్ తాహసిల్దార్ గా మహమ్మద్ బషీరుద్దీన్

- భూ సమస్యల పరిష్కారానికి కృషి
- సుల్తానాబాద్ తాహసిల్దార్ బాధ్యతలు స్వీకరణ

**సుల్తానాబాద్,మే 22(ప్రజాక్షేత్రం):** సుల్తానాబాద్ తహసిల్దార్ గా మహమ్మద్ బషీరుద్దీన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. భూ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తహసిల్దార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానన్నారు. అలాగే రైతులు, ప్రజల నుండి వచ్చే వినతులు, ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.





# జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఛాంబర్ ప్రారంభం

**అభినందనలు తెలిపిన విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

**విశాఖపట్నం,మే 22(ప్రజాక్షేత్రం):** జీవీఎంసీకి ఇటీవల డిప్యూటీ మేయర్ గా ఎన్నికైన దల్లి గోవిందరాజు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ కు అధికారులు కేటాయించిన ఛాంబర్ ను ఆయన ప్రారంభించి గురువారం ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయరు పీలా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ నియోజక వర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్ తో కలసి డిప్యూటీ మేయరు దల్లి గోవిందరాజుకు పుష్ప గుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపి విశాఖ నగర అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తనను డిప్యూటీ మేయర్ గా ఎన్నుకున్నందుకు కూటమి ప్రభుత్వానికి,నగర మేయర్ కు, ప్రజా ప్రతినిధులకు, సహచర కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి కావలసిన మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతూ నగర అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి,కార్పోరేటర్లు ముమ్మన దేముడు,బెహరా భాస్కరరావు,కొయ్యా ప్రసాదరెడ్డి,మాజీ కార్పోరేటరు ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డు గుంతలు పూడ్చిన దాత

**మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కసిర బోయిన లింగయ్య యాదవ్**

**వలిగొండ,మే 22(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామము నుండి మచ్చ గిరి గుట్టకు వెళ్లే దారిలో రోడ్డు గుంతలు ఉండటంలో అరూరు గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు మాజీ మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ కసిర బోయిన లింగయ్య యాదవ్,సొంత నిధులతో మట్టి పోసి గుంతలు పూల్చడం జరిగింది .ఈ కార్యక్రమంలో కసిర బోయిన నరసింహ,సాయి మల్లు, సోమయ్య,మహేష్,జకిడి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అనకాపల్లి జిల్లా మినీ మహానాడు

- ఘనంగా అనకాపల్లి జిల్లా మినీ మహానాడు
- పాయకరావుపేట టిడిపి కంచుకోట.
- కష్టపడిన ప్రతీ కార్యకర్తకు న్యాయం జరుగుతుంది.
- పాయకరావుపేట నియోజకవర్గంలో భారీగా ఉద్యోగావకాశాలు
- మినీ మహానాడులో హోం మంత్రి అనిత.

**నక్కపల్లి,మే 22(ప్రజాక్షేత్రం):**

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో మినీ మహానాడు ఘనంగా ప్రారంభమైంది. హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఈ మహానాడు జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక ఎమ్మెల్యేలు, టిడిపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ జెండాను ఆవిష్కరించిన మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర,ఇతర నాయకులు ఎన్టీ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ మినీ మహానాడులో పలు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. సుమారు పది వేల మంది టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు నాకు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు,కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని గుర్తు చేశారు. గత ఐదు సంవత్సరాలలో పాయకరావుపేటలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని,కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి,సంక్షేమం రెండూ సమాంతరంగా నడుస్తున్నాయి అని తెలిపారు.బల్క్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.పాయకరావుపేట అంటే తెలుగుదేశం పార్టీ కంచుకోట అని చెప్పారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరగాల్సిందే అంటూ పార్టీ పట్ల నిబద్ధతను వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ని చూసి ప్రతి నాయకుడు ఎంతో నేర్చుకోవాలి అంటూ అభినందించారు.జగన్ మోహన్ రెడ్డి మీద విమర్శలు చేస్తూ,రాష్ట్ర ప్రజలు జగన్ వస్తే రాష్ట్రం అయోమయానికి లోనవుతుందని స్పష్టంగా చెప్పారు. ప్రజలు ఇటీవల చూపిన 'సినిమా' ఆయనకు బుద్ధి చెప్పే విధంగా ఉంది అని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఉత్తమ సేవలందించిన నాయకులను,కార్యకర్తలను సన్మానించారు.





## చిన్న వాల్టర్ మానసిక ఆసుపత్రి జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం..

- గుర్తు తెలియని వాహనము ఆవును ఢీకొనడంతో ఆవుకు తీవ్రమైన రక్తస్రావం..
- ట్రాఫిక్ కానిస్టేబుల్ అర్జున్ ని ప్రశంసించిన స్థానికులు.

**విశాఖపట్నం,మే 22(ప్రజాక్షేత్రం):**విశాఖ చిన్న వాల్టర్ మానసిక ఆసుపత్రి జంక్షన్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ గోవుకు భారీ గాయాలయ్యాయి.ఈ నేపద్యంలో ఒక్కసారిగా రక్తస్రావంతో పడి ఉన్న ఆవును స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న మూడో పట్టణ భద్రత పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ సిబ్బంది కానిస్టేబుల్ అర్జున్ ఘటన స్థలానికి చేరుకొని హుటాహుటిన వెటర్నరీ ఆసుపత్రి సిబ్బందికి సమాచారం అందించారు.ఈ క్రమములో ఘటన స్థలానికి చేరుకున్న వైద్యులు వెంటనే ఆవుకు వైద్యం చేశారు. అయితే ఈ ప్రమాదంలో గోవు కాలికి తీవ్రమైన రక్తస్రావం అయింది. అవుకు ఏ విధమైన ప్రాణహాని లేదని వైద్యులు దృవీకరించారు.ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఆవును జన సంచారం లేని ప్రాంతానికి తరలించారు. అయితే సమయానికి వైద్యులకు సమాచారం అందించి స్పందించిన ట్రాఫిక్ సిబ్బంది అర్జున్ ని స్థానికులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అవును గాయపరిచి ప్రమాదానికి కారణమైన వాహనాన్ని వ్యక్తిని సమీప సీసీ ఫుటేజ్ ద్వారా పర్యవేక్షిస్తున్నామని ట్రాఫిక్ సిబ్బంది తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ రోస్టర్లో మాదిగలకు తీవ్ర అన్యాయం

- చట్టంలో మార్పులు చేయకుంటే రాష్ట్ర వ్యాప్తం ఆందోళనలు చేస్తాం
- ఏ పి యమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు(మాదిగ)!...

**విశాఖపట్నం,మే 22(ప్రజాక్షేత్రం):**విశాఖపట్నం నగరంలో ప్రముఖ హోటల్లో పెద్దాడ రమణ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ "రిజర్వేషన్లు సక్రమంగా అందని కులాలకి వర్గీకరణ మొదటి వరసలో రిజర్వేషన్లు ఇవ్వమని సుప్రీం కోర్టు చెప్పిందని, అందుకు బిన్నంగా వర్గీకరణ రోస్టర్ పాయింట్ల పేరుతో మొదటి వరుసలో రిజర్వేషన్లు అనుభవించిన మాలలకి 8, మాదిగలకి 6 ఇస్తామని చంద్రబాబు చెప్పడం ఇదేం సామాజిక న్యాయం అని విమర్శించారు.తెలుగుదేశం గెలుపుకి మాదిగలు కృషి చేస్తే తెలుగుదేశం ఓటమికి పనిచేసిన మాలలకి వర్గీకరణ పేరుతో పెద్దపీట వేసి మాదిగలకు తీవ్ర అన్యాయం చేయడం మాదిగలను నమ్మించి మోసం చేయడమేనని చంద్రబాబుని విమర్శించారు.తెలంగాణలో 11% రిజర్వేషన్లు మాదిగలకు ఇవ్వాలని రేవంత్ రెడ్డిని అడిగిన మందా కృష్ణ ఆంధ్రాలో. 6% మాదిగలకు ఇస్తామన్న చంద్రబాబుని ఎందుకు ప్రశ్నించలేదని పేరుపోగు నిలదీశారు. మందా కృష్ణ స్వార్ధ ప్రయోజనాల కోసం 30 ఏళ్ళ వర్గీకరణ ఉద్యమాన్ని చంద్రబాబుకి అమ్ముకుని మాలలతో రాజీ ఒప్పందం కుదుర్చుకుని ఆంధ్రా మాదిగలకు అన్యాయం చేసిన మాదిగ జాతి ద్రోహి మందా కృష్ణకు ఆంధ్రలో తిరిగే అర్హత లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగింది సంబరాలు చేసుకోండి అని మందా కృష్ణ పిలుపునివ్వడం సిగ్గుచేటు అన్నారు.మందా కృష్ణని అడ్డుపెట్టుకుని ఆంధ్రా మాదిగలకు చంద్రబాబు అన్యాయం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై కడపలో జరిగే మహనాడులో మాదిగలకు సమన్యాయం చేస్తానని చంద్రబాబు ప్రకటన చేయాలని వెంకటేశ్వర రావు మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై జూన్ 05న అమరావతిలో ఆంధ్ర రాష్ట్ర మాదిగ సంఘాల రాష్ట్ర స్థాయి సమావేశం జరపతలపెట్టామని మాదిగల సంఘాల నాయకులతో చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని వెంకటేశ్వర రావు మాదిగ తెలిపారు.ఈ సమావేశంలో ఏ పి యమ్ ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి...

**పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి...**

**నర్సంపేట,మే 22(ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని గురువారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కలిసి నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని, అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## "పల్లి "ని ఓదార్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు..

**విశాఖపట్నం,మే 22(ప్రజాక్షేత్రం):**

బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జ్ పల్లి శ్రీనివాసులు నాయుడు స్వగృహమున కెళ్ళి పరామర్శించడం ఓదార్చడం జరిగింది.బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం పరసురం రాజు బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్జ్యూమర్ రైట్స్ రాష్ట్ర నాయకులు కోరుకొండ శ్రీనివాస్ రావు, పొన్నాడ కృష్ణ బిజెపి ఓ బి సి సెక్రెటరీ అంబల్ల రమణ టిడిపి నాయకులు మరియు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మరియు తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, బి ఆనంద్ మరియు రాకేష్ నార్త్ మండల అధ్యక్షులు మరియు ఇతర నాయకులు పాల్గొని ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలియపరిచారు.





## రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన పైళ్ల శేఖర్ రెడ్డి

**వలిగొండ,మే 22(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు,మరియు రిపోర్టర్,కూచుమల్ల నాగేష్ గారి తల్లి లక్ష్మమ్మ ఇటీవల మరణించినందున,వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, తుమ్మల వెంకటరెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు,



## వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక పథకాలు

**యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి.కమలాకర్.**

**నర్సంపేట,మే 22(ప్రజాక్షేత్రం):**వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక రుణ పథకాలు అందజేయనున్నట్లు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి కమలాకర్ తెలిపారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని "అగ్రికల్చర్ రైజ్" పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరి మిల్లులు, తడి మరియు పొడి ప్రాసెసింగ్ యూనిట్లు,కోల్డ్ స్టోరేజ్ లు, గ్రేడింగ్,ప్యాకింగ్ మరియు ఇతర వ్యవసాయ ఆధారిత చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు తక్కువ వడ్డీ రేటుతో ప్రత్యేక రుణాలు మంజూరు చేయబోతున్నది. ఈ నేపథ్యంలో నర్సంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ జీ బాలాజీ ఆధ్వర్యంలో మిల్లర్ల సంఘ భాద్యులతో, వర్తక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ "వ్యవసాయ రంగానికి విలువ జోడించే పరిశ్రమల ప్రోత్సాహంతో రైతులకు మెరుగైన ధరలూ, ఉపాధి అవకాశాలూ అందుతాయన్నారు.ఈ క్రమంలోనే రుణాల ప్రక్రియను వేగవంతం చేసి,సులభంగా రుణాలు అందుబాటులోకి తెస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ గంటి కమలాకర్,డిప్యూటీ రీజినల్ హెడ్ మహేష్,బ్రాంచ్ మేనేజర్ జీ.బాలాజీ,ఫీల్డ్ ఆఫీసర్ శుశాంత్,రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు గోనెల రవీందర్,ఇరుకు కొటేశ్వర్,కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు దాసరి నర్సింహా రెడ్డి,బ్యాంక్ మిత్ర అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ లీగల్ మెట్రోలజీ పోస్టర్ విడుదల

**పోస్టర్ మార్కెటింగ్ శాఖ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి చేతుల మీదుగా విడుదల**

**నిజామాబాద్,మే 22(ప్రజాక్షేత్రం):**అంతర్జాతీయ లీగల్ మెట్రోలజీ వారోత్సవాల్లో భాగంగా గురువారం నిజామాబాద్ లో ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి మరియు భారత వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్ ఆధ్వర్యంలో తూనికల కొలతల మోసాలపై చైతన్య కార్యక్రమాలు జరిగాయి.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెటింగ్ శాఖ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి అపర్ణ పోస్టర్ విడుదల చెయ్యడం జరిగింది. వినియోగదారుల నిత్యజీవితంలో తూనికల కొలతల శాఖ ప్రాధాన్యత తప్పనిసరిగా ఉన్న క్రమంలో వినియోగదారుడు మరియు రైతులు లీగల్ మెట్రాలజీ శాఖ రూల్స్ 2011 పట్ల చైతన్యవంతులు కావాలని సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి అపర్ణ అన్నారు.వినియోగదారుడు చట్టాల పట్ల అవగాహన జరిగినప్పుడే తన హక్కులను పొందగలుగుతారని ఆమె తెలిపారు.సీసీఐ రాష్ట్ర కార్యదర్శి సందు ప్రవీణ్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ లలో ఎలక్ట్రానిక్ కాంటాలను సరిగా పనిచేసే విధంగా చూడాలని కోరారు మరియు వివిధ పట్టణ ఉత్పత్తుల అమ్మకాలలో రైతులు మోసపోకుండా ఉండాలంటే తేమ శాతాన్ని కనుగొనే మాయిశ్చరైజ్ మీటర్స్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అసిస్టెంట్ సెలక్షన్ గ్రేడ్ ఆఫీసర్ శ్రీధర్,దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమితి ఉపాధ్యక్షుడు తంగనపల్లి శ్రీనివాస్ చారి మరియు ఇందూరు వినియోగదారుల సంక్షేమ సమితి జిల్లా ఉపాధ్యక్షులు వివిఎన్ వర్మ, సంయుక్త కార్యదర్శులు,మహాదేవుని శ్రీనివాస్,గైని రత్నాకర్, రూరల్ డివిజన్ అధ్యక్షులు యాటకర్ల దేవేష్ అనంతరం తూనికలు కొలతలపై డిమానిస్ట్రేషన్ నిర్వహించడం జరిగింది.



## భాగ్యరెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం.

**సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్**

**సుల్తానాబాద్,మే 22,(ప్రజాక్షేత్రం):** భాగ్యరెడ్డి వర్మ సేవలు స్ఫూర్తిదాయకమని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ అన్నారు.గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,దళిత వైతాళికుడు సంఘ సంస్కర్త అని కొనియాడారు.అనంతరం భాగ్యరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.సామజిక వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని వారి జీవితం ప్రజలందరికీ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారులతో పాటు మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# కాల్వ పూడిక తీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

- చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు చేపట్టాలి
- సుల్తానాబాద్,ఓదెల మండలాల్లో ఎస్సారెస్పీ కాలువలను పరిశీలన
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్/ఓదెల,మే 22, (ప్రజాక్షేత్రం):** జిల్లాలో ఉన్న కాలువల పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టి పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో,ఓదెల మండల కేంద్రంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో కాల్వలను వర్షా కాలంలోగా మేయిన్ కేనాల్ తో పాటు డిస్ట్రిబ్యూటరీ కాలువలు కూడా పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, రాబోయే 20 రోజులలోగా కాల్వల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఓదెల మండలంలో ఉన్న దాదాపు 40 కిలోమీటర్ల మేర ఎస్సారెస్పీ కాలువలు, ఇతర నీటి పారుదల కాలువలు పూడికతీత, చెత్త తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని, అవసరమైన చోట కాల్వ మరమ్మత్తు పనులు కూడా చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షాకాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు జరగాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు,ఓదెల ఎంపీడీవో తిరుపతి,ఎంపీఓ షబ్బీర్,ఏపిఓ రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీగా సేవలు అందించాలి

**జిల్లా ఎస్పీ యం.రాజేష్**

**కామారెడ్డి ప్రతినిధి, మే 22(ప్రజాక్షేత్రం):**ఏఎస్సై నుండి ఎస్సైలుగా పదోన్నతి పొందిన (11) పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించారు ఎస్పీ రాజేష్ చంద్ర. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయన మాటాడారు. పదోన్నతులు పోలీసులకు మరింత బాద్యత పెంచుతాయని తెలిపారు. నిజాయితీ గా ప్రజలకు సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన వారిని ఆయన అభినందించారు. పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి పదోన్నతి పొందుతున్న రామారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై యన్. లచ్చీరామ్, ఎల్లారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై, ఎండి,సిద్దికె, భిక్నూర్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఏ. మల్లారెడ్డి, పెద్దకొడపగల్ పోలీస్టేషన్ ఏఎస్సై, రాములు, మాచారెడ్డి పోలీస్టేషన్ ఏఎస్సై, బి. నార్సింలు, గాంధారి పోలీస్టేషన్ ఏఎస్సై, పి. గణేష్, పిట్లం పోలీస్టేషన్ ఏఎస్సై, యల్. లింబద్రి, నాగిరెడ్డిపేట్ పోలీస్టేషన్ ఏఎస్సై, ఉమేష్, దోమకొండ పోలీస్టేషన్ ఏఎస్సై, సుబ్రమణ్య చారి, తాడ్వాయి పోలీస్టేషన్ ఏఎస్సై, సంజీవ్, హన్మగౌడ్ (ఇంటలిజెన్స్ లో ప్రస్తుతం) లు ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు. పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో డిఎస్పీలు మదన్లాల్, యాకుబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వు ఇన్స్ పెక్టర్లు సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.







## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు..!

- సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు
- ఆలయ భక్తమండలి సభ్యులు వంగపల్లి అనసూయదేవి - సుగుణాకర్ రావు

**సుల్తానాబాద్,మే 22,(ప్రజాక్షేత్రం):** సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని సీతారామచంద్రస్వామి, సంకట విమోచన రామభక్త వీర హనుమాన్ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిపించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామికి భక్తజన సమూహం మధ్య వేద పండితులు మంత్రోచ్చరణాలతో కూడిన ప్రత్యేక పూజలు, హోమా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి జయంతి వేడుకలను తిలకించారు. గురువారం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామికి పలు రకాల పండ్లు, జలాలతో కూడిన అభిషేకం, ఆకుపూజ, పూర్ణాహుతి, చక్రస్నానం, తీర్థ ప్రసాద గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ భక్తమండలి సభ్యులు వంగపల్లి సుగుణాకర్ రావు తెలిపారు.సాయంత్రం వేళ ద్వాదశారదన, పుష్ప యోగము, సప్తావరణ సేవ, వసంతోత్సవము, పండిత సన్మానము తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకల మధ్య భక్తులు శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే రామనామ స్మరాలతో మార్మోగించారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గత ఐదు రోజుల నుంచి అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న సీతారామచంద్రస్వామి, సంకట విమోచన రామభక్త వీర హనుమాన్ బ్రహ్మోత్సవాలు గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ముగిసాయి.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,హనుమాన్ మాల దీక్షాపరులు,గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**బొబ్బిళ్ళ మురళి చైర్మన్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ మరియు ధర్మకర్తలు**

**చౌటుప్పల్,మే 22(ప్రజాక్షేత్రం):** హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న హనుమాన్ దేవాలయంలో స్వామివారికి పంచామృత అభిషేకంలో ఆకు పూజ అష్టోత్తరము హనుమాన్ చాలీసా పారాయణం వేద పండితులచే దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిల మురళి,ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా గుర్రం వెంకటేశం వర్గాల రవి వెన్నెల గౌడ్ తూర్పాటి నరసింహ వేద పండితులు బ్రహ్మశ్రీ సుధాకర్ శర్మగారు,రోహిత్ మిశ్రా తదితర భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పవన సుతుడు శ్రీ ఆంజనేయుడు మన అందరిని మన ప్రాంతాన్ని సుభిక్షంగా ఉంచాలని మనసారా శ్రీ ఆంజనేయంని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు.




## అంబెడ్కర్ మా నాయకుడని ప్రప్రథమంగా ప్రకటించిన నేత భాగ్యా రెడ్డి వర్మ

**డా.ముప్పారం ప్రకాశం**

**సంగారెడ్డి మే 22(ప్రజాక్షేత్రం):** భారత దేశ బహుజన సమాజానికి అంబేద్కర్ నాయకుడని ప్రప్రథమంగా ప్రకటించిన మహానేత భగ్యరెడ్డివర్మ అని సాహసం రాష్ట్ర అధ్యక్షులు డా ముప్పారం ప్రకాశం అన్నారు. భగ్యరెడ్డివర్మ 137వ జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి అధ్యక్షతన నేను జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశం మాట్లాడుతూ అంబెడ్కర్ ఈ దేశానికి రాకముందే హైదరాబాద్ కేంద్రంగా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ఉద్యమానికి శ్రీకారం చుట్టి, అనునిత్యం అన్ని కులాల ప్రజలకు విద్యా నిందించిన వైతాళికుడని ఈ దేశ ప్రజల కోసం భవిష్యత్తు దిక్సూచి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆనాడే భగ్యరెడ్డివర్మ ప్రకటించిన మహానేత అని అన్నారు. ప్రభుత్వాలు మహానీయుల జయంతి ఉత్సవాలను జరుపుతునె వారి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ఈ విషయం బహుజన ప్రజా సంఘాలు గుర్తించకపోతే అగాధం లోనికి నెట్టేయబడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదికారులు రాజకీయ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యతోనే విలువలు పెరుగుతాయి

- చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం.
- ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్

**సంగారెడ్డి జిల్లా మే 22(ప్రజాక్షేత్రం):** ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరికి విద్యుత్ తోనే విలువలు పెరుగుతాయని ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ అన్నారు.గురువారం నాడు చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా ఆనంద్ ఆధ్వర్యంలో డిగ్రీ ఇంటర్ ఫస్టియర్ పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన22 మంది పద్మశాలి విద్యార్థులకు సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమం కు చింత సాయినాథ్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను సన్మాన సత్కారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విద్యుత్ తోనే విలువలు పెరుగుతాయని. చదువుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత స్థాయి మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన చేనేత సహకార సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సేవా సమాజం అధ్యక్షులు మేకల జనార్ధన్, మాజీ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, ఆర్కేచంద్రమౌళి, సిల్వర్ రవికుమార్, అడ్డగట్టు మనోహర్, కోట రవీందర్, కొంగరి ప్రభు, గోనే శంకర్, అంబయ్య,చింత జనార్ధన్, తదితర పద్మశాలీలు చేనేత సహకార సంఘం సభ్యులు కుల బాంధవులు పాల్గొన్నారు.






## భారతదేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం

- భారతదేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం
- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్


**చౌటుప్పల్,మే 22(ప్రజాక్షేత్రం):**భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమే,సోషలిజం ఆశయాల సాధన కోసం విద్యార్థి లోకం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు రెండో రోజు ప్రపంచంలో సోషలిజం క్లాస్ ను కడిగళ్ల భాస్కర్ బోధించారు.రెండో క్లాసును మతం మతోన్మాదం క్లాస్ ను గడ్డం వెంకటేష్ బోధించడం జరిగింది,క్లాస్ ప్రారంభ సూచికంగా భగత్ సింగ్ చేగువేరా చిత్రాలను, పూలమాల వేసి నివాళులు అర్పించందం జరిగింది.ఈ సందర్భంగా కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ.... భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమే,భారత దేశంలో కులం,మతం పేరుతో రాజకీయం చేస్తే కొన్ని రోజులకే పతనమైతాన్ని ప్రపంచం మొత్తం యువత కూడా ఈరోజు సోషలిస్టు దేశాలైనటువంటి చైనా, వియత్నాం చుట్టూ తిరుగుతున్నారని,కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం తన పూర్తి అధికారాన్ని మతం పేరుతో అడ్డం పెట్టుకొని కాలం కడుతుందని,మతాల పేరుతో అడ్డుపెట్టుకొని తన రాజకీయాన్ని కొనసాగితోని ప్రయత్నం చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం కుప్పకూలే రోజులు దగ్గరపడ్డాయని, బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మతాల మధ్య చిచ్చు పెడుతూ మన దేశాన్ని కూడా మతరాజ్యంగా చేయాలని కుట్రలు చేస్తున్నారు భారతదేశం అనేది భిన్నత్వంలో ఏకత్వం మన దేశాన్ని మతకలహాలుగా సృష్టించాలని ప్రయత్నం చేస్తా ఉన్నది, మతం పేరు వాడుకుని దళితుల,మహిళల, కార్మికుల,విద్యార్థుల మీద దాడులు జరుగుతాయని, కేంద్ర ప్రభుత్వం తన ఏజెండను విద్యార్థి లోకంలో అమలు చేయడానికి నూతన విద్యా విధానం తీసుకువచ్చింది,ఈ విద్యా విధానాన్ని వ్యతిరేకంగా విద్యార్థులకు పోరాడాలని అదేవిధంగా విద్యార్థులు స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజ లక్షణాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ జెండాను తెల్లని చుక్కలు ఎర్రని చుక్క కాపాడడం కోసం నిరంతరంగా కష్టపడాలని ఈ దేశంలో చదువుకున్న అందరికీ సమానమైనటువంటి విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అదేవిధంగా అందరికీ సమానమైనటువంటి స్వాతంత్రం కోసం,బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై వ్యతిరేకంగా పోరాడాలని ఈ దేశానికి ప్రత్యేకమైన శక్తిగా సోషలిజమే సాధించడం కోసం విద్యార్థులకు అందరు కూడా పాటుపడాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి తీగుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్,మైసూర్ నరేందర్, జిల్లా నాయకులు గాయత్రి,వరుణ్, నందు,సాయి,సాయి,విక్రమ్ ప్రశాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు కృషి :ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్ పల్లి, మే 22(ప్రజాక్షేత్రం):** పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. గురువారం శంకర్ పల్లి మండల కేంద్రంలోని గోపులారం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పేదల కల అయిన సొంతింటి ఆశయాన్ని సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిందన్నారు. ప్రతి పేదవాడికి ఈ పథం ద్వారా ఇండ్లు వచ్చే విధంగా చేస్తామన్నారు. అనంతరం లిబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపులారం మాజీ సర్పంచ్ పొడువు శ్రీనివాస్, ఎంపిడిఓ వెంకయ్య,బొల్లారం వెంకట్ రెడ్డి, మోత్కుపల్లి మైపాల్, సెక్రెటరీ సుదర్శన్, సురేందర్ తదితరులు ఉన్నారు.

## బొడ్రాయి, మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నా భీమ్ భరత్



**షాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):** షాబాద్ మండలం నాందార్ఖాన్ పెట్ గ్రామంలో అంగరంగా వైభవంగా జరుగుతున్న బొడ్రాయి, మైసమ్మ గ్రామదేవతల పునఃప్రతిష్ఠోత్సవం కనుల పండువగ నిర్వహించారు. జలాభిషేకం చేసేందుకు భక్తులు క్యూకట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ భీమ్ భరత్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు. బొడ్రాయి, మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది. గ్రామస్తులు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ పండుగ వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ పై సమగ్ర న్యాయ విచారణ చేపట్టాలి

- మతోన్మాదుల నుండి దేశాన్ని కాపాడుకుందాం
- జనసేవదళ్ గోడపత్రిక విడుదల
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల మే 22(ప్రజాక్షేత్రం):** ఆపరేషన్ కగార్ పై సమగ్ర న్యాయ విచారణ చేసి ప్రజలకు బహిర్గతం చేయాలని దేశాన్ని మతోన్మాదుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులపై ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. జనసేవ దళ్ శిక్షణ శిబిరం మే 26 నుండి 31 వరకు చేవెళ్ల పట్టణంలో జరుగుతున్నాయని ఆ శిక్షణ శిబిరానికి సంబంధించిన గోడపత్రికలను నేడు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం ఇతర నాయకులతో కలిసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ నక్సలైట్లను ఏరివేతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు కనబడుతున్నాయి కానీ వారి సైద్ధాంతిక విషయాలు చర్చించి పరిష్కారం వైపు అడుగులు వేయకపోవడం బాధాకరమని ఆయన అన్నారు మార్క్సిజం లేని నిజం సిద్ధాంతం ఉన్నంతకాలం కమ్యూనిస్టులు కమ్యూనిజం ఉంటుందని దీనిని అంతం చేయడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు. ఉగ్రవాదుల కంటే ఎక్కువ నక్సలైట్ల మీద ప్రతీకార చర్యలకు పూనుకోవడం లేదా వారి అస్తిత్వాన్ని లేకుండా చేయాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఉండడం దుర్మార్గమని ఆయన అన్నారు. జనసేవ కార్యకర్తలు ప్రకృతి వైపరీత్యాలు విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు అండగా నిలిచే కార్యకర్తలే జన సేవాదళ్ కార్యకర్తలని ప్రజలకు సేవ చేయడానికి ఈ సంఘం ఏర్పడినట్లు ఆయన తెలిపారు జన సేవాదళ్ శిక్షణ శిబిరాలను రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఏర్పాటు చేయడం జరిగిందని వీటిని విజయవంతం చేయడానికి సిపిఐ కార్యకర్తలు ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ సిపిఐ నాలుగు మండలలా కార్యదర్శులు ఎం సత్తిరెడ్డి, పి సుధీర్, కే శ్రీనివాస్, ఎన్ జంగయ్య, ఇన్ షాప్, జిల్లా అధ్యక్షుడు మక్బూల్, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, రైతు సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు



# స్పష్టత లేని సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల

- ఏ ప్రాధాన్యత ప్రకారం బిల్లులు విడుదల చేసారు
- గుగులోత్ భద్రు నాయక్ సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు



**భద్రాద్రి కొత్తగూడెం మే 22(ప్రజాక్షేత్రం):** తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లుల విడుదలలో స్పష్టత లేకపోవడంపై రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12769 గ్రామ పంచాయతీలకు గాను 153 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 కోట్ల రూపాయల బకాయిలకు సర్పంచులవి ఎంత శాతం పెండింగ్ బకాయిలు విడుదల చేశారని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టత కరువైందని, పెండింగ్ బిల్లులు ఎంత శాతం విడుదల చేశారో ప్రభుత్వం వివరించాలని కోరారు. గ్రామపంచాయతీ వారిగా బకాయిలు ఎన్ని, విడుదల చేసిన బిల్లులు ఎన్ని, ఇంకా ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయనే వివరాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీలలో పాలకవర్గం లేక అవస్థలు పడుతున్న తరుణంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలను నడిపిస్తున్నారని, పంచాయతీ కార్యదర్శులు వారి జీతాలను మొత్తం మరియు అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలకు వెచ్చిస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు ఎన్ని ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల వారీగా ఎస్ డి ఎఫ్, సి డి ఎఫ్, ఎస్ ఎఫ్ సి ల ద్వారా చేపట్టిన పనులకు ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి, ఇప్పటికి ఎంత విడుదల చేశారు, మిగిలినవి ఎన్ని అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అని చెప్తున్న ప్రభుత్వం అందాల పోటీలకు వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ , గ్రామాల్ని ఆదర్శముగా తీర్చిదిద్దిన తెలంగాణ సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా సర్పంచుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎందరో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నా, రాష్ట్ర సర్పంచుల సంఘం ఏడాదిన్నరగా ఎన్నో పర్యాయాలు పోరాటాలు చేసినా ప్రభుత్వం పెండింగు బిల్లులు ఇవ్వకుండా ఏళ్ళకి ఏళ్ళు సతాయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ధ్వజమెత్తారు. సర్పంచుల, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

- 1049 గాను 973 మంది హాజరు
- 76 మంది గైర్హాజర

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):** ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం రోజు ఉదయం నిర్వహించబడిన ప్రథమ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్పరీక్షలకు 1049 మందికి గాను,973 మంది హాజరైనారు,76 మంది విద్యార్థులు గైరహాజర్ అయ్యారు. మధ్యాహ్నం నిర్వహించబడిన ద్వితీయ సంవత్సరం సెకండ్ లాంగ్వేజ్ పరీక్షలకు 307 మందికి 291 మంది హాజరైనారు,16 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినారు. జిల్లా వ్యాప్తంగా ఒక పరీక్షల నిర్వహణ కమిటీ, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్స్ పరీక్షలను పర్యవేక్షించారు. అన్ని సెంటర్లలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య వనపర్తి లోని రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి పరీక్ష పేపర్లను




వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాలను తీసుకు వెళ్తున్న అధికారులు





# శాంతిభద్రతల కోసం కట్టుదిట్టమైన చర్యలు

- నిరంతర పర్యవేక్షణ...
- కేసుల పరిష్కారంలో వేగం
- పోలీసుల పనితీరుపై నిర్దేశం
- తప్పు రుజువైతే అధికారులపై వేటు
- ప్రతిభకు ప్రోత్సహకాలు..
- ఆత్మీయ వీడ్కోలు
- రెండు నెలల్లో అనేక చర్యలు
- కేత్రస్థాయి పర్యటనలు

**కామారెడ్డి ప్రతినిధి, మే 22(ప్రజాక్షేత్రం):**

సమాజం గుణాత్మక మార్పు చెందడానికి పోలీసుశాఖ ఆవశ్యకత ఎంతో ఉంటుంది. సమాజాన్ని కుటుంబంలా భావించి నిత్యం సేవ చేసే రంగం పోలీసు రంగం. పగలు, రాత్రి, ఎండ వాన అనే తేడా లేకుండా కృషి చేస్తుంటారు. సమాజంలో శాంతి కోసం నిత్యం కృషి చేస్తుంటారు పోలీసులు. నిత్యం ఉరుకులు, పరుగుల లాంటి విధులు నిర్వహిస్తూ కుటుంబం అనే సమాజం కోసం నిత్యం కృషి చేస్తుంటారు. కాగా కామారెడ్డి జిల్లాలో గత రెండు నెలలుగా పోలీసు శాఖలో పనితీరు మెరుగుపడిందని చెప్పవచ్చు. గుణాత్మక సమాజం, నేర రహిత సమాజమే లక్ష్యమంటూ ప్రస్తుత ఎస్పీ రాజేష్ చంద్ర తనదైన ముద్రణు వేస్తున్నారు. గత రెండు నెలల క్రితం మార్చి 10న ఆయన కామారెడ్డి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కామారెడ్డి జిల్లాపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తూ... గుణాత్మక సమాజం కోసం కృషి చేస్తున్నారు. అందుకోసం సొంత శాఖ పోలీసు శాఖతో నిత్యం సమీక్షలు, నెలవారి సమావేశాలతో పరిస్థితులను ఆరా తీస్తూ పెండింగ్‌లో సమస్యలు లేకుండా చూస్తున్నారు. దాదాపు ఈ రెండు నెలల కాలంలో ఎన్నో పాత కేసులకు సంబంధించిన హత్యలు, దొంగతనలు, తదితర ఫిర్యాదులపై వేగం పెంచి ఆయా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులపై శిక్షలు పడేలా చేశారు. లింగంపేట్, మాచారెడ్డి, సదాశివనగర్, నాగిరెడ్డిపేట మండలాలకు సంబందించిన హత్య కేసులు, పలు అనుమానాస్పద కేసుల్లో వేగం పెంచడంతో నిజాలు తేలి నిందితులకు శిక్షలు పడేలా చేశారు. నేరం చేస్తే శిక్ష నుంచి తప్పించుకుకోలేరనే సంకేతాన్ని ఇస్తున్నారు. రెండు నెలల వ్యవధిలో సొంత పోలీసుశాఖలో అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ కామారెడ్డిలో మునుపెన్నడూ లేని విధంగా కేసుల చేధనలో జాప్యం లేకుండా కృషి చేస్తున్నారు. అలాగే ఫిర్యాదు దారుల పట్ల పోలీస్ స్టేషన్లకు వచ్చిన సమయంలో బాధ్యతగా వ్యవహరించాలనే సూచనలు చేస్తూ సామాన్యునికి కొండంత భరోసాగా నిలుస్తున్నారు. నిత్యం సమాజానికి సంబందించిన విషయాలపై అవగాహన కల్పిస్తూ పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ కామారెడ్డిని పూర్తి స్థాయిలో ప్రశాంత వాతావరణంలోకి మారుస్తున్నారనడంలో సందేహం లేదు. తప్పు చేస్తే శాఖ వారిపైన కూడా చర్యలకు వెనుకాడడం లేదు. అలాగే ప్రతిభను గుర్తిస్తూ పోలీసు శాఖలో చిన్న స్థాయి ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ అభినందిస్తున్నారు.

**నిరంతర పర్యవేక్షణ..**

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతల విషయంలో నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నారు. సంబందిత ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో కేసుల వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కరించడంలో ఎటువంటి అలసత్వం లేకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. అలాగే కామారెడ్డిలో సైబర్ క్రైం, బెట్టింగ్, జూదం, తదతర వంటి వాటిపై నిఘాను పెంచడంతో పాటు ఎక్కడైనా అసాంఘీక కార్యకలాపాలు కొనసాగితే వెంటనే చర్యలు తీసుకుంటున్నారు.

**పోలీసుల పనితీరుపై దిశా నిర్దేశం..**

కామారెడ్డి జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పని చేసే ఎస్సైలు, సీఐలు, డీఎస్పీలతో పాటు వివిధ విభాగాల అధికారులతో సమావేశాలు నిర్వహించి నిత్యం వివిధ అంశాలపై సూచనలు సలాహాలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్లలో పని చేసే రైటర్లు, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, ఇతర విభాగాల వారితో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తూ మరింత అప్రమత్తతను పెంచుతున్నారు. అలాగే పోలీసుశాఖలో పనిచేసే అధికారులు నిబద్ధతతో ఉండేలా కృషి చేస్తూ పోలీసుశాఖను ప్రజలకు అటు సమాజంలో మంచి గుణాత్మక అందే విధంగా కృషి చేస్తున్నారు.

**తప్పు రుజువైతే అధికారులపై శాఖపరమైన వేటు..**

పోలీసుశాఖలో పనిచేసే ఏ స్థాయి అధికారి తప్పు చేసినా వేటు వేయక తప్పడం లేదు. కొన్ని రోజుల క్రితం తాడ్వాయి ఎస్సై, రామారెడ్డి ఎస్సైల



పనితీరుపై ఎస్పీ ఉన్నాతాధికారికి వివరించడంతో మల్టీజోన్ ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి వారిని విధుల నుంచి తొలగించి సస్పెండ్ చేశారు. అలాగే ఓ పాస్‌పోర్టు విచారణలో నిర్లక్ష్యం వహించిన ఓ కానిస్టేబుల్ ను సైతం సస్పెండ్ చేశారు. పౌరులను కాపాడే సమాజంలో శాంతిని నెలకొలిపే వృత్తిలో ఉంటూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారి పట్ల చర్యలు తప్పవనే సంకేతాలు ఇచ్చారు. ఇదే కాకుండా అటు ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణం కాకూడదనే అవగాహనను ప్రజల్లోకి తీసుకెళ్లారు. దోపిడీ, దొంగతనాలపై నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. కామారెడ్డిలో సీసీటీవీల ఏర్పాటుతో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.

**ప్రతిభకు ప్రోత్సహాకాలు...**

పోలీసు శాఖలో సమర్ధవంతంగా విధులు నిర్వహించే చిన్న స్థాయి ఉద్యోగి ప్రతిభకు ఎస్పీ ప్రోత్సహాకాలు అభినందలతో గుర్తిస్తున్నారు. దీంతో మరింత ఉత్సాహంగా పని చేయడానికి వారు ఆసక్తిని కనబరిచే అవకాశాలు ఉన్నాయి. మహిళ రక్షణకు కృషి చేసిన విషయంలో కానిస్టేబుల్ సౌజన్య, ప్రవీణలను స్వయంగా ఎస్పీ అభినందించి క్యాష్ అవార్డును అందజేశారు. గత నెల 24న జయశంకర్ కాలనీ వద్ద ఓ మహిళ ఆత్మహత్య కు యత్నిస్తుండగా బ్లూకోర్టు సిబ్బంది నర్సింలు, వసంత్ లు గమనించి కాపాడారు దీంతో వారిని అభినందించి క్యాష్ అవార్డును అందజేశారు. అలాగే పిట్లం లోనూ ఒకరిని కాపాడిన హోంగార్డు మారుతిని ఎస్పీ అభినందించారు. ప్రతిభ వంతంగా సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే వారిని ఆయన అభినందిస్తూ మరింత ఉత్సాహన్ని నింపుతున్నారు. పోలీసుశాఖలో పనిచేసి పదవీ విరమణ పొందిన వారికి ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ వారి సేవలను అభినందిస్తున్నారు. స్వయంగా ఎస్సై వెంకటేశ్వర్లు, ఎస్సై భూమయ్య పదవీ విరమణ పొందడంతో వారిని కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఓ వైపు సమీక్షలు, మరోవైపు క్షేత్రస్థాయి పర్యటనలతో దాదాపు జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్లను ఆయన పరిశీలించి అక్కడ సంబందించిన వివరాలు, కేసుల విషయాలతో పాటు సిబ్బంది సౌకర్యాలపై కూడా ఆరా తీస్తూ కామారెడ్డిలో శాంతిభద్రతలు గుణాత్మక సమాజం కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా గత మూడు రోజుల క్రితం రౌడీ మేళాను నిర్వహించి... సత్ప్రవర్తన కలిగిన 13 మందిపై రౌడీషీట్ ను ఎత్తి వేసి వారికి అవగాహన కల్పించారు. ప్రతీ సంఘటన పట్ల అప్రమత్తంగా ఉంటూ కామారెడ్డి ఎఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు ఎస్పీ నర్సింహారెడ్డితో పాటు పోలీసు సిబ్బంది సమిష్టి కృషితో ఎస్పీ రాజేష్ చంద్ర అతి తక్కువ సమయంలోనే కామారెడ్డిలో అనేక కేసుల సమస్యలకు పరిష్కారం చూపారు. సెల్ ఫోన్ల రికవరీ నుంచి మొదలుకొని అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకోవడం హత్య కుట్రలను చేధిస్తూ కామారెడ్డి పోలీస్ బాస్ పనితీరు సామాన్య ప్రజలకు సైతం ఆచరించేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నారు. పోలీసుశాఖలో కారుణ్య నియామకాలను సైతం వీలైనంత త్వరగా కల్పిస్తూ వారి కుటుంబాలకు భరోసానిస్తున్నారు.



# ఇండ్లు లేని పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు

- అర్హత లేని వారికి మంజూరు చేస్తే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి 22(ప్రజాక్షేత్రం):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కిందిస్థాయి ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అర్హత కలిగిన వారికి మాత్రమే ఇల్లు మంజూరుకు సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శ్రీరంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలంలోని కంభాళాపూర్ గ్రామంలో వడ్ల భారతమ్మ, శైలజ ఇళ్లను పరిశీలించారు. అప్లోడ్ చేసే సమయంలో ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు కాకుండా ప్లాట్ వద్ద దిగిన ఫొటోలు ఉండటంతో అనుమానం వచ్చిన కలెక్టర్ ఇల్లవద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఉన్న ఇల్లు శిథిలావస్థలో ఉండటంతో భారతమ్మ ఇల్లు కూలగొట్టుకోవడం చూసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజ సైతం ఇందిరమ్మ ఇంటికి అర్హురాలిగా నిర్ధారించారు. అనంతరం శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. శేరుపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పక్కా గృహంలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సిఫారసు చేసినట్లు గుర్తించారు. క్షుణ్ణంగా పరిశీలించకుండా అర్హత లేని వారి పేరును ఇందిరమ్మ ఇంటికి సిఫారసు చేసిన పంచాయతీ సెక్రెటరికీ షోకాజ్ నోటీసులు జారి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌ను ఆదేశించారు. కిందిస్థాయి ఉద్యోగి చేసిన సిఫారసు ను పరిశీలించకుండా అప్లోడ్ చేసినందుకు మండల అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులు పారదర్శకంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాక ప్రతిపాదనలు సిఫారసు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ డి ఇ విటోభా, తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవినారాయణ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# హౌసింగ్ బోర్డు కాలనీలో ఇళ్లలోకి చేరిన నీళ్లు

**ఆర్మూర్ మే 22(ప్రజాక్షేత్రం):**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో పలు ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కువ ఎత్తులో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడం, రోడ్డు కింది నుంచి కల్వర్టులను నిర్మించకపోవడంతో మూడు కాలనీల నుంచి వస్తున్న వరద నీరు రోడ్డు వద్ద నిలిచిపోయి ఇళ్లలోకి నీరు చేరుతోంది. గతంలోనూ ఇదే తరహాలో ఇళ్లలోకి వర్షం నీరు చేరగా పరిశీలించిన అధికారులు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపించకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి భారీఎత్తున కల్వర్టులను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.





# బాధ్యతలు స్వీకరించిన సిద్దిపేట ఏసీపీ

**సిద్దిపేట అర్బన్ మే 22(ప్రజాక్షేత్రం):** : సిద్దిపేట నూతన ఏసీపీగా యం. రవీందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలు ప్రజాప్రతినిధులు శాంతి భద్రతలకు సహకరించాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తామని తెలిపారు.



ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
23.05.2025
శుక్రవారం | హైదరాబాద్

# 30న ఉపాధి హామీ కూలీల ధర్నా


**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**చౌటుప్పల్,మే 22(ప్రజాక్షేత్రం):**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని,వేతన బకాయిలను విడుదల చేయాలని,పట్టణ పేదలకు ఉపాధి హామీ పనులను పెట్టాలని కోరుతూ ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,పేదలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక అనేక పోరాటాలతో గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు.ఉపాధి హామీ కార్మికులు బిజెపి ప్రభుత్వ విధానాల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు.ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల కోసం,కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని,పని ప్రదేశంలో త్రాగునీరు,నీడకు టెంట్ , మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని, భార్యాభర్తలకు గడ్డపార,తట్ట, పార,కొడవలి,గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని,సమ్మర్ అలెవెన్స్ ఇవ్వాలని,నాలుగు కిలోమీటర్ల దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని,ఆధార్ కార్డు ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని,ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,వాచర్లు, మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని, మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కార్మికులు పని అడిగినప్పుడు పని ఇవ్వకుంటే చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ తో నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు,వ్యవసాయ కూలీలు,పేదలు పెద్ద ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,జిల్లా సహాయ కార్యదర్శి మంగలి శ్రీనివాస్ గౌడ్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ బోయ యాదయ్య, నాయకులు దోనూరి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 14 సెకండ్లు నేలపై వెలిగిన పిడుగు వెలుతురు

**జన్నారం మే 22(ప్రజాక్షేత్రం):** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీలో బుధవారం సాయంత్రం అసాధారణ దృశ్యం చోటుచేసుకుంది. ఒక ఖాళీ స్థలంలో పిడుగు పడింది. అద్భుతంగా, ఆ పిడుగు సుమారు 14 సెకండ్ల పాటు కరెంట్ బల్బులా వెలుగుతూ ఉండడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ ఘటనను ప్రత్యక్షంగా చూసినవారు మొదట భయంతో పరుగు తీశారు. అయితే, అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదని, ఏ విధమైన ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని స్థానికులు తెలిపారు. పిడుగు వెలుగుతో ఈ ప్రాంతంలో ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, అది నెమ్మదిగా తగ్గిపోయింది. ఈ వింత దృశ్యాన్ని చూసినవారంతా తమ సెల్ ఫోన్లలో బంధించారు. తమకు తెలిసిన వాళ్లకు చెప్పి, దీనిపై వివిధ ఊహాగానాలు, చర్చలు జరిపారు. ప్రస్తుత గణనీయంగా తలెత్తిన ఈ ఘటన స్థానికంగా హాట్ టాపిక్ గా మారింది.



# రాజీవ్ యువ వికాసం పథకంతో యువత ఆర్థికంగా ఎదగాలి

- **అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి యువ వికాసం పక్కాగా జరగాలి**
- **యువ వికాసం పథకంపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష**
- **ఎమ్మెల్యే మేఘారెడ్డి**


**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాక్షేత్రం):**నిరుద్యోగ యువత యువకుల ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలయ్యేలా చూడాలని వనపర్తి శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు. ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు అందులో కేటగిరి వారి గా విభజించి విచారిస్తే సులభంగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు నిరుద్యోగ యువతీ యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం 6600 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగ రావు, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.






# ఆధార్ సెంటర్ లేకున్నా ఉన్నదని ప్రజలను మోసం చేస్తున్న ఒక ఆన్లైన్ సెంటర్ మహిళ...

**ఆధార్ సెంటర్ పేరు చెప్పుకొని రోజుకు 5000 వేల 10000 నుండి వరకు వరకు సంపాదిస్తుంది ఆ మహిళ.**



**నర్సంపేట మే 22(ప్రజాక్షేత్రం):** ఆధార్ కేంద్రాలలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని తక్షణమే ఉన్నతాధికారులు దృష్టి సారించాలని నర్సంపేట ప్రజలు పత్రికా విలేకరులకు తెలియజేశారు. ఇటీవల ఆధార్ కేంద్రాలలో పుట్టిన తేదీ మార్పు, అడ్రస్ మార్పు, మొబైల్ నెంబర్ అప్డేట్, పుట్టిన ఫోటోని అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఆధార్ కేంద్రం వద్దకు ప్రజలు వెళ్తూ నరకయాతన అనుభవిస్తున్నారు. పలుమార్లు ఆధార్ మార్పుల కోసం దరఖాస్తు చేసుకున్న పరిష్కారం జరగడం లేదు. దీంతో సామాన్య ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఆధార్ సెంటర్ ఆధార్ అప్డేట్ రుసుము అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే.....**

వరంగల్ జిల్లా నర్సంపేట మల్లంపల్లి రోడ్డు ఎస్బిఐ బ్యాంక్ పక్కన ఒక మహిళ ఒక డబ్బా ఏర్పాటు చేసుకొని అందులో ఆన్లైన్ సెంటర్ నడిపిస్తుంది తనకు ఆధార్ సెంటర్ లేకున్నా కూడా ఆధార్ సెంటర్ ఉందని ప్రజల వద్ద నుండి అధికంగా డబ్బులు వసూళ్లకు పాల్పడుతుంది, ఆధార్ కార్డ్ కు ఫోన్ నెంబర్ లింక్, తండ్రి పేరు ఆధార్ కార్డులో అప్డేట్ చేయుట, ఫోన్ నెంబర్ అప్డేట్ చేయుట కొరకు, ఆధార్ సెంటర్ తో తనకు సంబంధం లేకున్నా తన ఆన్లైన్ సెంటర్ కు వచ్చిన ఒక అమాయక వ్యక్తి నుంచి ఏకంగా 600,రూపాయలు వసూలు చేసి ఆ వ్యక్తిని తన పక్కన మరో ఆధార్ సెంటర్ కు పంపించింది ఆ ఆధార్ సెంటర్ నిర్వాహకుని, ఆధార్ అప్డేట్ కోసం వచ్చిన వ్యక్తి ప్రశ్నించగా డబ్బులు ఎంత అవుతున్నాయని అడగగా నువ్వు ముందుగాల ఎక్కడ డబ్బులు ఇచ్చావో అక్కడే అడగాలి నా దగ్గర అడగొద్దు అని చెప్పి ఆధార్ సెంటర్ కు వచ్చిన వ్యక్తి సమాధానం ఇచ్చాడు ఆధార్ సెంటర్ నిర్వాహకుడు అసలు ఆధార్ అప్డేట్ కు అయ్యే డబ్బులు కేవలం 50, రూపాయలు, అది ప్రభుత్వ ఆధార్ సెంటర్ నిర్వాహకులు రుసుముగా 50, రూపాయలు ఖర్చవుతాయి కానీ ఏకంగా ఒక ఆన్లైన్ నిర్వహిస్తున్న మహిళ 600 రూపాయలు వసూలు చేసి 400 రూపాయలు ఒక వ్యక్తి దగ్గర మిగులుచుకున్నదంటే ఈ లెక్కన రోజుకు ఎంత మందిని మోసం చేస్తుందో కండ్లకు అద్దినట్టుగా కనబడుతుంది. అంతేకాకుండా తనకు ఎలాంటి అనుమతి లేకున్నా ఏకంగా వయసు మీద పడ్డ మృదుల ఆధార్ కార్డు 75 సంవత్సరాలు ఉన్న వృద్ధుల ఆధార్ కార్డును 50 సంవత్సరాల వరకు వెనక్కి తగ్గిస్తుంది అది కూడా ఒక్కొక్కరికి 3000 నుండి 6000 రూపాయలకు బేరం కుదిరించుకొని ఈ తంతు నడిపిస్తుంది ప్రభుత్వ చట్టాలనే పక్కకు పెట్టి చట్టాన్ని చుట్టాలుగా మార్చుకుంటుంది. ఆన్లైన్ సెంటర్ నిర్వాహకురాలు మహిళ,ప్రజలు ఇదెలా సాధ్యం అని ఆశ్చర్యపోతున్నారు తన దగ్గర ఆధార్ సెంటర్ లేకున్నా నా ఆధార్ సెంటర్ ఉందని కార్డ్ మార్పిడి కోసం వచ్చిన ప్రజలను మోసం చేస్తుందని అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తక్షణమే నర్సంపేట ఆర్డిఓ, ఎమ్మార్వో, ఒక మహిళా నిర్వహిస్తున్న ఆన్లైన్ సెంటర్ పై అధికారులు తనపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అతి త్వరలో మరో కథనం ప్రజాక్షేత్రం లో....**

# బీజేపీవైపు వెళతామన్న సంకేతాలు వెళ్లాయి!

**కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత రాసిన లేఖ ఇదేనా?**

**హైదరాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కూతురు, ఎమ్మెల్సీ కవిత రాసినట్టు చెబుతున్న లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. లేఖలో పేర్కొన్న అంశాలు చూస్తే కవిత ఇటీవల పలు సందర్భాల్లో బీఆర్ఎస్ అధినాయకత్వంపై వ్యక్తం చేసిన అంశాలుగానే పరిగణిస్తున్నారు. లేఖలో కవిత పార్టీలోని పరిణామాలు.. తాజా రాజకీయ పరిస్థితులలో పార్టీ వైఖరులపై కుండ బద్దలు కొట్టినట్టు కనిపిస్తున్నది. ముఖ్యంగా కేసీఆర్ వ్యవహారశైలిపైన.. బీజేపీతో అనుసరించాల్సిన తీరుపైన.. కేడర్ నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ పేరుతో నెగెటివ్, పాజిటివ్ అంశాల వారీగా తండ్రి కేసీఆర్‌కు పలు ప్రశ్నలు సంధిస్తూ.. సూచనలు చేశారు.

**సానుకూల అంశాలు**

వరంగల్ సభలో కేసీఆర్ స్టేజ్ పైకి వచ్చే ముందు పార్టీ సీనియర్ నేతలతో మాట్లాడించి ఉంటే బాగుండేదని ఆ లేఖలో ఉంది. సభలో ధూంధాం కార్యక్రమం కార్యకర్తలను ఆకట్టుకోవడంలో విఫలమైందన్నారు. పార్టీ శ్రేణుల్లో మీ స్పీచ్ పట్ల క్రేజ్ తగ్గలేదని రాశారు. కాంగ్రెస్ ఫెయిల్ ఫెయిల్ అని మీరు చెప్పినప్పుడు చాలా బాగుందని అనుకున్నారని వివరించారు. అపరేషన్ కగార్ పై మీరు మాట్లాడటం చాలమందికి నచ్చిందని.. పహల్గామ్ ఘటనపై సంతాపం వ్యక్తం చేయడం బాగుందన్నారు. మీరు రేవంత్ రెడ్డి పేరు తీసి తిట్టకపోవడం చాలామందికి నచ్చిన అంశమని.. ఆయన మిమ్మల్ని రోజు తిడుతున్నప్పటికి మీరు హుందాగా వ్యవహరించారని కేడర్ నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని తెలిపారు. తెలంగాణ అంటే బీఆర్ఎస్.. తెలంగాణ అంటే కేసీఆర్ అని మీరు మరింత బలంగా చెప్తారని చాలామంది అనుకున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం.. తెలంగాణ గీతం విషయం మీరు మీ ప్రసంగంలో మెన్షన్ చేస్తారని ఎదురు చూశారని.. ఇంకొంచెం పంచ్‌లు ఎక్స్‌పెక్ట్ చేశారని తెలిపారు. మొత్తానికి పార్టీ శ్రేణులు స్పీచ్ పట్ల సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. పోలీసులకు వార్నింగ్ ఇవ్వడంపై కేడర్ నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు.

**ప్రతికూల అంశాలు**

స్పీచ్‌లో ప్రతికూల అంశాలలో ఉర్దూలో మాట్లాడకపోవడం, వక్ఫ్ బిల్లు మీద మాట్లాడకపోవడం, బీసీలకు 42% అంశం విస్మరించడం, ఎస్సీ వర్గీకరణ అంశం మీద మాట్లాడకపోవడం బాగాలేదని కవిత తన లేఖలో అభిప్రాయపడ్డారు. ఇంత పెద్ద మీటింగులో మళ్లీ పాత స్లొగన్స్ ఇవ్వడంతో.. వాళ్లు పాత పద్ధతిలో తెలంగాణ ఉద్యమకారులకు సదుపాయాలు కల్పించలేదన్న అభిప్రాయాలు కొన్ని నియోజకవర్గాల నుంచి వచ్చాయని కవిత పేర్కొన్నారు. పాత ఇన్‌చార్జీలకే లోకల్ బాడీస్ ఎలక్షన్స్ బీఫామ్స్ పంపిణీ బాధ్యతలను పార్టీ అధిష్ఠానం ఇచ్చిందని ఇన్‌చార్జ్‌లు చెప్పుకొంటున్నట్లు కొన్ని నియోజకవర్గాల నుంచి తెలిసిందని కవిత తన తండ్రి దృష్టికి తీసుకొచ్చారు. లోకల్ బాడీ సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే వాళ్ళు రిలాక్స్డ్‌గా ఉన్నారన్నారు. కానీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీగా పోటీ ఉండాలనుకునే వాళ్ళు ఇన్‌చార్జ్‌ల నుంచి కాకుండా రాష్ట్ర పార్టీ నుండి డైరెక్ట్‌గా బీ ఫామ్ ఇవ్వాలని కోరుతున్నారని కవిత తన లేఖలో వెల్లడించారు.

**బీజేపీపై మరింతగా దాడి చేయాల్సి ఉండే..**


బీజేపీపై కేవలం రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడడంతో చాలామంది ఫ్యూచర్‌లో ఆ పార్టీతో పొత్తు పెట్టుకుంటారా? అనే అంచనాలు మొదలుపెట్టారని కవిత తన లేఖలో పేర్కొన్నారు. పర్సనల్ గా తనకు కూడా ఇంకా బలంగా మీరు బీజేపీని టార్గెట్ చేసి మాట్లాడాల్సిందని అనిపించిందన్నారు. బహుశా తాను సఫర్ అయినందుకు



తనకు అలా అనిపించి ఉండొచ్చని పేర్కొన్నారు. ఏదీ ఏమైనా ఇంకొంచెం గట్టిగా బీజేపీని టార్గెట్ చేయాల్సిందేమోనని కవిత లేఖలో అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పై క్రమంగా ప్రజల్లో క్షేత్ర స్థాయిలో నమ్మకం పోతున్నదని, వారు బీజేపీ వైపు వెళతారనే ఆలోచనలో బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనం పోటీ చేయకుండా బీజేపీకి హెల్ప్ చేశామనే మెసేజ్ ను కాంగ్రెస్ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిందన్నారు. ఈ పొలిటికల్ సినారియోను అడ్రెస్ చేయడానికి మీరు మీ ప్రసంగంలో లేక తర్వాతైనా స్పెసిఫిక్ ప్రోగ్రామ్స్ గైడ్ లైన్స్ మీరు ఇస్తారని అంతా భావించారని కవిత లేఖలో అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా 12 ప్లీనరీ పెట్టాలని..దీనిపై సీరియస్ గా ఆలోచన చేయాలని కవిత సూచించారు.

**అందరికీ అందుబాటులో ఉండాలి**

చాలామంది కేడర్, లీడర్స్ మీతో ఫోటో దిగాలని ప్రయత్నిస్తుంటే తనకు గర్వంగా ఉందని.. జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే స్థాయి లీడర్స్ కూడా మీతో కలిసేందుకు అవకాశం దొరకడం లేదని బాధపడుతున్నారని కవిత లేఖలో స్పష్టం చేశారు.


Daddy,
Congratulations on the success of the meeting.
కొన్ని విషయాలు నా దృష్టికి వచ్చినవి..
మీతో share చేస్తున్నాను.
Positive feedback
① Cadre's morale is high.
② Cadre stayed until the end & listened to your speech with attention.
③ మీరు "operation Kagaar" మీద మాట్లాడటం చాలా మందికి నచ్చింది.
④ "Congress FAIL.. FAIL" – మీరు చెప్పినప్పుడు చాలా బాగుందని అనుకుంటున్నారు
⑤ "pehalgam" బాధితులకు మౌనం – బాగుంది.
⑥ Personal గా మీరు "Revanth Reddy" పేరు

కొంతమంది ఎంపిక చేసుకున్న వారికే మీతో కలిసే అవకాశముంటుందన్న భావన బలంగా ఏర్పడిందని.. దయచేసి అందరినీ కలిసేందుకు ప్రయత్నించండని, అందరికీ అందుబాటులో ఉండండని కవిత తన లేఖలో తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ కు సూచించారు.

# నేడు జహీరాబాద్‌కు రేవంత్

- **రూ.500 కోట్లతో అభివృద్ధి పనులకు.. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
- **బహిరంగ సభలో సీఎం ప్రసంగం**

**మెదక్ బ్యూరో, మే 22(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించనున్నారు. రూ.500 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం మంత్రి దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ పరితోష్ పంకజ్, ఎంపీ సురేష్ రెడ్డి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తదితరులు జహీరాబాద్ చేరుకొని ముఖ్యమంత్రి రాక ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులతో అక్కడే సమీక్ష నిర్వహించారు. 65వ నేషనల్ హైవే నుంచి జారసంఘం నింజి ప్రాజెక్ట్ వరకు రూ.100 కోట్లతో 9.5 కిలోమీటర్ల మేర నిర్మించిన ఫోర్‌లేన్ రోడ్డు, మాచ్నూర్‌లో రూ.26 కోట్లతో 11. 8 ఎకరాల్లో నిర్మించిన కేంద్రీయ విద్యాలయ భవనం, రూ.100 కోట్లతో నిర్మించిన జహీరాబాద్ రైల్వే బ్రిడ్జి, ప్రారంభోత్సవంతో పాటు బసవేశ్వర విగ్రహావిష్కరణతో చేయనున్నారు. దీంతోపాటు మరో రూ.250 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు. ఇదిలా ఉండగా నీంజు ప్రాజెక్టు వద్ద బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు.



# కెసిఆర్‌తో హరీష్‌రావు మరోసారి భేటీ

**హైదరాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):** కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌తో మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి భేటీ అయ్యారు. విచారణలో భాగంగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్‌రావు,ఈటల రాజేందర్‌కు మంగళవారం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రెండు రోజుల మాజీ సిఎం కెసిఆర్‌తో ఎర్రవల్లి నివాసంలో హరీష్‌రావు సమావేశం కాగా, గురువారం మరోసారి భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై కెసిఆర్, హరీష్‌రావు సుదీర్ఘంగా



చర్చించినట్లు తెలిసింది. నోటీసులకు ఎలా స్పందించాలన్న అంశంపై ఇరువురు మంతనాలు జరిపినట్లు సమాచారం. అయితే, కమిషన్ ముందు కెసిఆర్, హరీష్‌రావులు విచారణకు హాజరవుతారా..? లేదా లేక తమ ప్రతినిధి ద్వారా కమిషన్‌కు సమాధానం ఇస్తారా...అనేది తెలియాల్సి ఉంది.


# హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు

**హైదరాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ నగర ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పర్యావరణ హిత ప్రజారవాణాను ప్రోత్సహించే దిశగా చేపట్టిన పిఎం ఈడ్రైవ్ పథకం కింద నగరానికి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు, కాలుష్య నియంత్రణకు దోహదపడనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాలపై ప్రధానంగా దృష్టి సారించారు. పథకం ప్రస్తుత దశలో బెంగళూరుకు సుమారు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1,000, సూరత్‌కు 600 బస్సులతో పాటు హైదరాబాద్‌కు 2 వేల ఎలక్ట్రిక్ బస్సులను అందజేయనున్నట్లు మంత్రిత్వ శాఖ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, భారతదేశం సుస్థిర పట్టణ రవాణా దిశగా దృఢమైన అడుగులు వేస్తోందన్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు, నగరాలు ప్రజారవాణాను మరింత పరిశుభ్రంగా, సమర్థవంతంగా మార్చేందుకు ఎలక్ట్రిక్ బస్సులను చురుకుగా స్వీకరిస్తున్నాయని తెలిపారు. 'మేము కేవలం ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించడమే కాకుండా, నూతన ఆవిష్కరణలు, పర్యావరణ స్పృహతో భారతదేశ రవాణా వ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నాం' అని ఆయన వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పిఎం ఈ డ్రైవ్ హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని కుమారస్వామి పేర్కొన్నారు. పిఎం ఈ డ్రైవ్ కార్యక్రమం ద్వారా ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2026 వరకు రెండేళ్ల కాలంలో రూ.10,900 కోట్ల మొత్తం ఆర్థిక వ్యయంతో 14,028 ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ ప్రయత్నాలలో ఒకటిగా నిలుస్తుందని, సకాలంలో బస్సుల పంపిణీ, కార్యాచరణ సంసిద్ధత, భాగస్వామ్య రాష్ట్రాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద డిమాండ్ ఇన్సెంటివ్‌ను పొందేందుకు ఈవీ కొనుగోలుదారులకు ఈ వోచర్లను కూడా భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిందన్నారు. పిఎం ఈడ్రైవ్ పథకంలో భాగంగా ఈ ఆంబులెన్స్‌లు, ఈ ట్రక్కుల కోసం కూడా చెరో రూ.500 కోట్లు కేటాయించారు. రోగుల సౌకర్యవంతమైన రవాణా కోసం ఈ అంబులెన్స్‌ల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ పథకం ఉద్దేశ్యం. వాయు కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్న ట్రక్కుల స్థానంలో ఈ ట్రక్కులను కూడా పథకంలో చేర్చాచ్చినట్లు వెల్లడించారు.

# దేశంలో కరోనా..కేంద్రం హెచ్చరికలు జారీ

**హైదరాబాద్ మే 22(ప్రజాక్షేత్రం):**

దేశంలో కరోనా డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, తమిళనాడులో అత్యధిక కేసులు గుర్తించబడ్డాయి. వీటిలో కొన్ని కేసులు ఒమిక్రాన్ JN.1 వేరియంట్ కు సంబంధించినవి కూడా ఉన్నాయి. దేశంలో పెరుగుతున్న కరోనా కేసుల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ ప్రజలకు, అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వాడాలని, దూరం పాటించాలని ప్రజలకు సూచించింది. ఆసుపత్రుల్లో కోవిడ్ వార్డులు, టెస్టింగ్ కిట్స్, ICU బెడ్స్, ఆక్సిజన్, వెంటిలేటర్లు సిద్ధం చేయాలని రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు విడుదల



చేసింది. కాగా ఇటీవల ముంబై కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆసుపత్రిలో ఇద్దరు(59 ఏళ్ల మహిళ, 14 ఏళ్ల బాలుడు) కోవిడ్‌తో మరణించారు. దీంతో కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తం అయ్యి రాష్ట్రాలకు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు పరిస్థితి అదుపులో ఉందని, భయపడాల్సిన అవసరం లేదని కేంద్రం తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వేరియంట్ తక్కువ ప్రమాదకరమైనదే అని, కానీ జాగ్రత్తగా ఉండాలని సూచించింది.



## స్పెషల్ సాంగ్‌తో మోనాలిసా

ప్రయాగ్ రాజ్ మహాకుంభ్ మేళాతో దేశవ్యాప్తంగా ఫేమస్ అయిన అమ్మాయి ఎవరంటే అందరికీ టక్కున గుర్తు వచ్చేది మోనాలిసా. తన జీవనోపాధి కోసం అక్కడికి వెళ్లిన ఆమెకు ఊహించని విధంగా స్టార్‌డమ్‌ను తెచ్చిపెట్టింది. దీనికి ప్రధాన కారణం సోషల్ మీడియానే. కుంభమేళాలో పూసలు విక్రయిస్తున్న ఆమెను ఓ నెటిజన్ వీడియో తీసి నెట్టింట పోస్ట్ చేశాడు. ఇంకేముంది కొద్ది గంటల్లోనే ఆమె వీడియోలు వైరల్ కావడంతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. అంతేకాదు దెబ్బకు బాలీవుడ్ సినిమా ఆఫర్ ఆమె ఇంటిని వెతుక్కుంటూ వచ్చేసింది. ఇటీవల బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా తన సినిమాలో అవకాశమిచ్చాడు. అంతేకాదు ఆమె ఇంటికి వెళ్లి మరి అగ్రిమెంట్ చేసుకున్నారు. అయితే అతను మోసగాడని, సినిమా అవకాశాల పేరుతో మోనాలిసాను ట్రాప్ చేస్తున్నారని అతనిపై ఆరోపణలు రావడం, పోలీస్ కేసు నమోదు కావడం కూడా జరిగింది. ఈ క్రమంలో మోనాలిసా మొదటి సినిమా ఏమైందో తెలియదు. అయితే ఈ అమ్మడు పలు షాప్ ఓపెనింగ్స్, స్పెషల్ సాంగ్స్, యాడ్స్ చేస్తూ బిజీ బిజీగా మారింది.తాజాగా ఓ స్పెషల్ సాంగ్‌లో నటుడు ఉత్కర్ష్ సింగ్‌తో కలిసి నటిస్తుంది. ముంబైలో యాక్టింగ్ క్లాసెస్ ద్వారా నైపుణ్యం సంపాదించిన మోనాలిసా ఈ స్పెషల్ సాంగ్‌తో అలరించాలని అనుకుంటుంది. ఇప్పటికే కొంత షూటింగ్ పూర్తి కాగా, మొత్తం పూర్తయ్యాక యూట్యూబ్‌లో విడుదల చేయనున్నట్టు సమాచారం.



## మూవీ ప్రియులకి గుడ్ న్యూస్

మూవీ ప్రియులకి అదిరిపోయే శుభవార్త. జూన్ 1వ తేదీ నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతానికి ఈ నిర్ణయం వాయిదా పడింది. ఈ విషయంపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు చర్చలు జరిగాయి. ఈ సమావేశాల్లో డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు, ఎగ్జిబిటర్లు పాల్గొని సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఉదయం 11 గంటలకు జరిగిన సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి 40 మంది డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. సాయంత్రం 4 గంటలకు నిర్మాతలతో మరో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతల మెజారిటీ సభ్యులు థియేటర్ల మూసివేత సమ్మె కంటే, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని నిర్ణయించారు. గతంలో క్యూబ్ సమస్యలపై కొన్ని రోజుల పాటు థియేటర్లు మూసివేయడం, అలాగే నటీనటుల పారితోషికాల విషయంలో కొన్ని రోజుల పాటు షూటింగులు నిలిపివేయడం వంటివి జరిగాయని, అయితే ఆ రెండు సందర్భాల్లోనూ ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాలేదని పలువురు సభ్యులు గుర్తుచేశారు. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి థియేటర్లు మూతపడకుండా, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని వారు సూచించారు. మే 30 నుంచి 'భైరవం', జూన్ 5న 'థగ్ లైఫ్', జూన్ 12న 'హరిహర వీరమల్లు', జూన్ 27న 'కన్నప్ప', జూన్ 20న 'కుబేర', జూలైలో 'కింగ్‌డమ్' వంటి పెద్ద సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఈ సినిమాల విడుదలలను దృష్టిలో ఉంచుకుని, థియేటర్ల మూసివేత నిర్ణయాన్ని పునరాలోచించాలని, తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని ఎగ్జిబిటర్లకు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో జూన్ 1 నుంచి థియేటర్ల మూసివేత నిర్ణయం వాయిదా పడింది.

## పవన్ కళ్యాణ్ విశ్వరూపం అసుర హననం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాల బిజీ వల్ల గత ఐదేళ్లుగా సాగుతున్న 'హరిహరవీరమల్లు' సినిమా షూటింగ్ రీసెంట్ గా పూర్తిచేశారు . జూన్ 12 న 'హరిహరవీరమల్లు' సినిమా గ్రాండ్ గా పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్, టీజర్, రెండు సాంగ్స్ రిలీజ్ చేసి అంచనాలు పెంచారు. అయితే తాజాగా ఈ సినిమా నుంచి మూడో సాంగ్ రిలీజ్ చేశారు. " అసుర హసనం " అంటూ సాగే పాటను ఆస్కార్ గ్రహీత ఎంఎం కీరవాణి స్వరపరిచిన ఈ పాట గూస్ బంప్స్ తెప్పించేలా సాగింది. రాంబాబు గోసాల సాహిత్యం అందించిన ఈ పాటను ఐరా ఉడిపి, కాల భైరవ, సాయి చరణ్ భాస్కరుణి, లోకేశ్వర్ ఈదర, హైమత్ మహమ్మద్ సంయుక్తంగా పాడారు. "ప్రళయకాల రుద్రుడల్లే తాండవించు భైరవం.. గగనమైన భువనమైన దద్దరిల్లు రౌరవం.. నిషిని చీల్చు క్షిద్రుడల్లే ఉద్భవించు ఆయుధం రక్షకైనా, శిక్షకైనా.. చొచ్చుకెళ్లు రణధ్వనం" అంటూ రాంబాబు రాసిన ఈ పదాలు పవన్ కళ్యాణ్ కు తగ్గట్టుగా ఉన్నాయి. కథలో భాగంగా తమ సామ్రాజ్యంలోని ప్రజలను దుష్టశక్తుల్లా శిక్షించే రాజులను అంతమొందించడానికి కదిలిన వీరుడుని సూచించేలా ఈ పాట పదాలు సాగాయి. ఈ పాటను ఇప్పటికే 50 సార్లు విన్నానని కీరవాణితో పవన్ చెప్పడంతో ఈ పాటపై మరిన్ని అంచనాలు పెరిగాయి.





## విశాల్, ధన్సిక క్రేజీ లవ్ స్టోరీ

బ్యాచిలర్ లైఫ్‌కు రామ్ రామ్ చెబుతూ 47 ఏళ్ల వయసులో కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆయన పెళ్లి, ప్రేమకు సంబంధించి గతంలో ఎన్నో రూమర్లు వచ్చాయి. కానీ ఏ ఒక్కసారి కూడా అవి నిజం కాలేదు. జనాలకు కూడా ఇలాంటివి విని విని బోర్ కొట్టేసింది. కానీ ఈసారి మాత్రం విశాల్ షాకిచ్చారు. నడిగర్ సంఘం భవన నిర్మాణం పూర్తయ్యాకే తాను పెళ్లి చేసుకుంటానని గతంలో విశాల్ చెప్పారు. ఇప్పుడు ఈ భవన నిర్మాణాన్ని తుది దశకు తీసుకొచ్చారు. ఆగస్ట్ 15న ఈ భవనాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇదే సమయంలో తన ప్రేమ జీవితం, పెళ్లికి సంబంధించి త్వరలో ప్రకటన చేస్తానని విశాల్ హింట్ ఇచ్చారు. దీంతో విశాల్ ఓ అమ్మాయితో ప్రేమలో ఉన్నారని, ఆగస్ట్ 29న పెళ్లి చేసుకుంటారని సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇవన్నీటికి విశాల్ ఫుల్ స్టాప్ పెట్టేలా ఒక ప్రకటన చేశారు. సాయి ధన్సిక నటించిన 'యోగీ దా' ఆడియో విడుదల, ట్రైలర్ లాంచ్ కార్యక్రమం చెన్నైలో జరిగింది. ఈ ఈవెంట్‌కు విశాల్ చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని తెలిసినప్పటి నుంచి ఈ హీరోకు కాబోయే భార్య సాయి ధన్సికనే అని కథనాలు ఊపందుకున్నాయి. కట్ చేస్తే తాను సాయి ధన్సికతో రిలేషన్‌లో ఉన్నానని, త్వరలో తామిద్దరం పెళ్లి చేసుకోబోతున్నట్లు విశాల్ అధికారికంగా అదే వేదికపై ప్రకటించి షాకిచ్చారు. అక్కడితో ఆగకుండా తన పుట్టినరోజైన ఆగస్ట్ 29నే పెళ్లి చేసుకోబోతున్నట్లుగా ముహూర్తం కూడా ఖరారు చేశారు. సాయి ధన్సిక చాలా మంచి అమ్మాయి అని,కొంతకాలం క్రితం వారి మధ్య పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారిందని విశాల్ తెలిపారు. పెళ్లి తర్వాత కూడా సాయి సినిమాల్లో నటిస్తారని ఆయన వెల్లడించారు. అసలు సాయి ధన్సికకు, విశాల్‌కు ఎప్పుడు? ఎక్కడ? పరిచయం కలిగిందంటూ నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. అయితే ఎనిమిదేళ్ల క్రితం జరిగిన సంఘటన విశాల్ సాయి ధన్సిక మధ్య బంధానికి బాటలు వేసింది. కృష్ణ, విధర్త్, సాయి ధన్సిక నటించిన 'విజితిరు' సినిమాలో హీరో శింబు తండ్రి, టీ రాజేందర్ కీలకపాత్రలు పోషించారు. మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ఓ ప్రెస్‌మీట్ లో సాయి ధన్సిక మాట్లాడుతూ వేదికపై ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పి రాజేందర్‌ను మరిచిపోయింది. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన రాజేందర్ అదే వేదికపై మీడియా ముందు సాయి ధన్సికను తిట్టాడు. రజనీ సినిమాలో నటిస్తోంది కాబట్టి పొగరుగా వ్యవహరిస్తోందని అసభ్యంగా మాట్లాడారు. జరిగిన దానికి సాయి ధన్సిక క్షమాపణలు చెప్పినా రాజేందర్ వినిపించుకోలేదు. ఇంత అవమానం ఎదురై సాయి ధన్సిక ఏడుస్తున్నా వేదికపై ఉన్న ఏ ఒక్కరూ రాజేందర్‌ను అడ్డుకోకపోగా.. సహనటులు, ఇతర పెద్దలు చప్పట్లు కొడుతూ నవ్వుతూ కనిపించారు. ఆమెకు తమిళ చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి మద్దతు లభించకపోవడంతో నెటిజన్లు సైతం ఫైర్ అయ్యారు. అయితే ఈ విషయం తెలుసుకున్న నాటి తమిళ చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు విశాల్ మాత్రం రాజేందర్‌పై భగ్గుమన్నారు. అప్పటికే సాయి ధన్సిక, విశాల్ మధ్య ఫ్రెండ్‌షిప్ ఉండగా రాజేందర్ ఎపిసోడ్ తర్వాత తనకు అండగా నిలిచిన విశాల్‌తో ఆ బంధం మరింత బలపడి ప్రేమగా మారింది. 8 ఏళ్లుగా రిలేషన్‌లో ఉన్నప్పటికీ ఎక్కడా బయటపడకుండా తాజాగా తాము ఒక్కటవుతున్నట్లు ప్రకటించి షాకిచ్చారు విశాల్ సాయి ధన్సిక.



## ఈ విషయాన్ని జీవితాంతం గుర్తుంచుకుంటాం

నరేష్, పవిత్ర లోకేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత కొన్నేళ్లుగా వీరిద్దరూ సహజీవనం చేస్తున్న సంగతి తెలిసిందే. తామిద్దరం పెళ్లి చేసుకోబోతున్నట్లు ఇదివరకే ఇద్దరూ ప్రకటించారు. వీరిద్దరూ కలిసి 'మళ్లీ పెళ్లి' అనే సినిమాలోనూ నటించారు. తాజాగా వీరిద్దరూ కలిసి హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో సందడి చేయగా ఓ అజ్ఞాత మహిళ వీరికి సర్‌ప్రైజ్ ఇచ్చింది. వారికి కొన్ని స్వీట్స్ బహుమతిగా ఇచ్చింది. ఈ విషయాన్ని నరేష్ సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. అంతే కాకుండా తామిద్దరం ఒకరికి ఒకరు తోడుండడం అదృష్టం అంటూ ఆమె చెప్పారని తెలిపారు. 'మీరు ఆమెపై చూపిన శ్రద్ధ, ప్రేమ, మీరు ఆమెను అమ్ము అని పిలిచే విధానం నన్ను హత్తుకున్నాయి. మీరు గొప్ప పెద్దమనిషి. ఆమె మిమ్మల్ని కలిగి ఉండటం, మీ జీవితంలో ఆమెను కలిగి ఉండటం ఆమె అదృష్టం. అక్కడ కష్టం అని నాకు తెలుసు కానీ. దేవుడు మిమ్మల్ని దీవిస్తాడు.' అని చెప్పి ఆమె అదృశ్యమయ్యారని చెప్పారు. అప్పట్లో ఓ ఈవెంట్‌లో పెళ్లిపై ప్రశ్నలు ఎదురవగా వివాహం అంటే రెండు హృదయాలు కలవడం అని,తమ మనసులు ఎప్పుడో కలిశాయని నరేష్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు.

## జయం రవికి షాక్

ప్రముఖ తమిళ నటుడు జయం రవి, ఆయన భార్య ఆర్తిల విడాకుల కేసు చెన్నైలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టులో విచారణకు వచ్చింది. ఇద్దరూ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా, విడాకులు కోరుతున్న తన భర్త జయం రవి నుంచి నెలకు రూ. 40 లక్షల భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా, ఇరువురి మధ్య రాజీ కుదిర్చేందుకు న్యాయస్థానం కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించింది. అయితే, ఆర్తితో వైవాహిక బంధాన్ని కొనసాగించలేనని జయం రవి స్పష్టం చేసినట్లు సమాచారం. విడాకులు మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాదులు కోర్టును అభ్యర్థించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆర్తి భరణం కోసం పిటిషన్ వేశారు. అనంతరం, న్యాయస్థానం తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. తాము విడిపోతున్నట్లు గత ఏడాది జయం రవి ప్రకటించారు. అయితే, తనను సంప్రదించకుండానే రవి ఈ విషయం బయటపెట్టారని ఆర్తి ఆరోపించారు. గాయని కెనీషాతో జయం రవికి ఉన్న స్నేహం వల్లే వారి మధ్య మనస్పర్థలు తలెత్తాయని, అందుకే విడాకులు తీసుకుంటున్నారని కోలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ఇటీవల ఓ కార్యక్రమానికి రవి, కెనీషా కలిసి హాజరుకావడం ఈ వదంతులకు మరింత బలం చేకూర్చింది.




Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330